జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి: 8886022523

సంపుటి 15 సంచిక 177 విశాఖపట్నం | ఆదివారం 13 మార్చి 2022 | 8 పేజీలు | వెల: 5.00

# కథం తొక్కిన నిరుద్యోగ యువత..

## జాబ్ క్యాలెండర్ కోసం మహా ధర్నా

అమరావతి: ఆంధ్ర ప్రదేశ్‌లో నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం కథం తొక్కారు. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అఖిలపక్ష విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లా కేంద్రాల్లో ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఎక్కడికక్కడ విద్యార్థి నేతలు, నిరుద్యోగ యువకులు ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు విద్యార్థి సంఘాలను ఎక్కడికక్కడ నిలువరించారు. ముందస్తు అరెస్ట్‌లు చేపట్టారు. జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయమని నిరసిస్తే జైల్లో పెట్టడమేంటని



విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. అఖిలపక్ష విద్యార్థి జేఏసీలో భాగమైన పలు విద్యార్థి సంఘాలు ఈ మహా ధర్నాలో పాలుపంచుకున్నాయి. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష విద్యార్థి జేఏసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త మహా ధర్నాలో భాగంగా శ్రీకాకుళం పట్టణంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద చెవిలో పూలు పెట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు టీడీపీ తెలుగు యువత. జాబ్ క్యాలండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారంటూ నినాదాలు చేశారు. ఎన్నికల హామీలో జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**విశాఖలో..**

రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ ను వెంటనే రిలీజ్ చేసి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని విశాఖలో టీడీపీ తెలుగు యువత ఆంధోళనకు దిగింది. మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసేవరకు పోరాటం కొనసాగిస్తామని డిమాండ్ చేశారు.

# మన లక్ష్యాలు సాకారం అవుతున్నాయి: సీఎం జగన్



తాడేపల్లి: ప్రజాభీష్టంతో మొదలైన పార్టీ.. నేడు సుపరిపాలన అందిస్తూ ప్రజాదరణతో ముందుకెళ్తోంది. ఇందుకు కారణం వైఎస్ జగన్ నాయకత్వం అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వైఎస్సార్‌సీపీ.. 11 వసంతాలు పూర్తి చేసుకుని నేడు(మార్చి 12న) 12వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు సంబురాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ట్వీట్ చేశారు. దేవుని దయ, ప్రజలందరి చల్లని దీవెనలతో నేడు 12వ ఏట అడుగుపెడుతున్నాం. మేనిఫెస్టోయే భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించి ప్రతి ఇంటా విద్య, ఆర్థిక, సామాజిక విప్లవాలకు దారులు తీస్తున్నాం. మన లక్ష్యాలు సాకారం అవుతున్నాయి.. మన విజయాలు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి! అని ట్వీట్ చేశారు సీఎం జగన్.

# పంజాబ్‌లో 122 మంది నేతలకు భద్రత ఉపసంహారణ



చండీగఢ్: పంజాబ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్న భగ్వంత్ మాన్ ఆ రాష్ట్ర పోలీస్ డీజీపీ వీకే భావ్రాను కలిసిన కొద్ది గంటలకే 122 మంది రాజకీయవేత్తల భద్రతపై వేటు పడింది. వీరికి కల్పించిన భద్రతను ఉపసంహరించాలని అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (సెక్యూరిటీ) రాష్ట్రంలోని ఎస్ఎస్‌పీలు, సీపీలకు ఒక లేఖలో ఆదేశాలు జారీ చేశారు. వీరిలో కాంగ్రెస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. ఆదివారంకాంగ్రెస్ గత ప్రభుత్వంలో భద్రత కల్పించిన పంజాబ్ కాంగ్రెస్ సీనియర్ నేతల పేర్లే ఈ జాబితాలో ఎక్కువగా చోటుచేసుకున్నాయి. కొందరు ఈసారి కూడా గెలిచారు. భద్రత ఉపసంహరించుకోనున్న వారి జాబితాలో కేబినెట్ మాజీ మంత్రులు, అసెంబ్లీ మాజీ స్పీకర్ ఉన్నారు. మన్‌ప్రీత్ సింగ్ బాదల్, రాజ్‌కుమార్ వెర్కా, భరత్ భూషణ అషు, రణ్‌దీప్ సింగ్ నభా, విధానసభ మాజీ డిప్యూటీ స్పీకర్ అజైబ్ సింగ్ భట్టి, విధానసభ మాజీ స్పీకర్ రాణా కేపీ సింగ్, రజియా సుల్తానా, పర్‌గత్ సింగ్, అమరీందర్ సింగ్ రాజా వాజా వార్రింగ్, అరుణ చౌదరి, రాణా గుర్జీత్ సింగ్, త్రిప్త్ రాజేందర్ సింగ్ బజ్వా, సుఖ్‌బీర్ సింగ్ సర్కారియా తదితరుల పేర్లు కూడా ఈ జాబితాలో చోటుచేసుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే, పీపీసీసీ చీఫ్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ భార్య నవజ్యోత్ కౌర్ సిద్ధూ భార్య పేరు కూడా ఇందులో ఉంది. ఆమెకు కల్పించిన భద్రతా సిబ్బంది నుంచి ఏడుగురిని ఉపసంహరించనున్నారు.

# రండి.. మా దేశంలో.. పెట్టుబడులు పెట్టండి: రష్యా



న్యూఢిల్లీ: ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో అమెరికా సహా పలు దేశాల నుంచి తీవ్ర ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యా.. భారత్ సహకారాన్ని అర్థిస్తోంది. చమురు, గ్యాస్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని భారత్‌ను కోరింది. పశ్చిమ దేశాల ఆంక్షల కారణంగా 1991 తర్వాత రష్యా తొలిసారి ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. ఐక్యరాజ్య సమితిలో రష్యాకు వ్యతిరేకంగా ఓటేయాలని పలు దేశాలు భారత్‌ను కోరినప్పటికీ భారత్ మాత్రం తటస్థంగా ఉండిపోయింది. రష్యా నుంచి భారత్‌కు జరుగుతున్న పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతేకాదు, భవిష్యత్తులో ఈ ఎగుమతులు మరింతగా పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని రష్యా డిప్యూటీ ప్రధానమంత్రి అలెగ్జాండర్ నోవాక్ తెలిపారు. రష్యన్ చమురు, గ్యాస్ రంగంలో భారత్ నుంచి మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేందుకు, భారత్‌లో రష్యన్ కంపెనీ విక్రయ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించేందుకు తాము ఆసక్తిగా ఉన్నట్టు భారత పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరికి నొవాక్ వివరించారు. రష్యా నుంచి చమురు దిగుమతులను నిషేధిస్తున్నట్టు అమెరికా ఈ వారం ప్రకటించింది. బ్రిటన్ కూడా ఇలాంటి పర్యటనే చేసింది. ముడి చమురు ఎగుమతుల్లో ప్రపంచంలోనే రెండోస్థానంలో ఉంది. భారత ప్రభుత్వరంగ కంపెనీలు రష్యన్ చమురు, గ్యాస్ క్షేత్రాల్లో వాటాలను కలిగి ఉన్నాయి. రోస్‌నెఫ్ట్‌తో సహా రష్యన్ సంస్థలు భారతీయ రిఫైనర్ నయారా ఎనర్జీలో మెజారిటీ వాటా కలిగి ఉంది. కొన్ని భారతీయ కంపెనీలు రష్యా చమురును కూడా కొనుగోలు చేస్తున్నాయి. భారత్‌లోని కూడంకుళంలో అణు విద్యుత్ ప్లాంట్‌లో కొత్త యూనిట్లను నిర్మించడంతో పాటు పౌర అణుశక్తిపై సహకారాన్ని ఇరు దేశాలు కొనసాగించాలని రష్యా ఆశిస్తున్నట్లు నోవాక్ చెప్పారు.

# ముందస్తుకు వెళ్లాల్సిన అవసరం మాకేంటి..?: సజ్జల



అమరావతి: ఆంధ్ర ప్రదేశ్‌లో ముందస్తు ఎన్నికలకు వెళ్లే ప్రస్తకే లేదని,కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఏపీ ప్రభుత్వ సలహా దారు సజ్జల రామ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు తమకు ఐదేండ్లు పరిపాలన కోసం గెలిపించారని, దానిని తగ్గించుకోవాల్సిన అవసరం తమ ప్రభుత్వానికి లేదని అన్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న సజ్జల.. ముందస్తు ఊహాగానాలపై స్పందించారు. ప్రజలను మోసం చేసేవారు, భ్రమలో ఉంచేవారే ముందస్తుకు వెళ్తారని, చంద్రబాబు తన పార్టీ ఉనికిని కాపాడుకునేందుకు ముందస్తు రాగం తీస్తున్నారని వ్యాఖ్యనించారు. "మా పార్టీ కార్యకర్తల డీఎన్‌ఏ వేరు. వైఎస్ కుటుంబంతో ముడిపడిన బంధం వాళ్లది. మా వాళ్లను వేరే వాళ్ల పార్టీవాళ్లు తీసుకోవాలనుకోవడం వారి భ్రమ. డిమాండ్ ఎక్కడ ఉంది. మీ పార్టీలోకి వచ్చి ఏం చేస్తారు?" అంటూ సెటైర్లు వేశారు సజ్జల. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పాలన రెండూ తమకు కీలకమేనని అన్నారు. అవసరాలను బట్టి మంత్రులుగా ఉండే వాళ్లను వినియోగించుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తొలినాళ్లలోనే రెండున్నర సంవత్సరాలకు కేబినెట్ విస్తరణ ఉంటుందని చెప్పారని వెల్లడించారు. త్వరలోనే ఏపీలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అన్నారు.

# ఉక్రెయిన్ నగరాలు ఒక్కొక్కటీ ధ్వంసం...



కీవ్: రష్యా అప్రతిహతంగా ఉక్రెయిన్‌పై బాంబులు, క్షిపణులతో విరుచుకుపడుతోంది. దాడులు మొదలై శనివారంనాటికి 17వ రోజుకు చేరుకుంది. ఉక్రెయిన్‌లోని ఏ వైపు నుంచి చూసినా క్రమంగా ఆ దేశం బలహీనపడుతున్న దృశ్యాలే కనిపిస్తున్నాయి. ఇది 'వినాశకరమైన యుద్ధం'గా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ గట్టిగా చెబుతున్నారు. ఏ టౌన్ చూసినా సిటీ పరిస్థితి చూసినా బాంబు మోతలతో దద్దరిల్లుతున్నాయి. భయాలు, కనీస అవసరాల కొరత ఒకే మాదిరిగా కనిపిస్తున్నాయి. ఉక్రెయిన్ నైరుతి దిశలో ఉన్న మైకోలైవ్‌లో శనివారం ఉదయం బాంబుల మోతలు హోరెత్తాయి. దక్షిణాన ఉన్న మెలిటిపోల్‌లోనూ ఇదే పరిస్థితి. రష్యా చేతుల్లోకి జారిపోయిన తొలి టౌన్ ఇది. తాము చెప్పినట్టు వినలేదని, సమాచారం ఇవ్వడానికి నిరాకరించడానే కారణంగా మేయర్ ఇవాన్ ఫెడొరోవ్‌ను రష్యన్లు ఆయన కార్యాలయం నుంచి వెంటబెట్టుకుపోయినట్టు వార్తలు వెలువడ్డాయి. తలపైన బ్యాగ్ పెట్టుకుని ఆయన అక్కడ్నుంచి కదిలారు. ఆయనను రష్యా కిడ్నాప్ చేసినట్టు ఉక్రెయిన్ ఆరోపించింది. మరియుపోల్‌లో ఆకలికేకలు, తాగడానికి నీళ్లు లేక మంచును కరిగించుకుంటున్న దృశ్యాలు, వంట చేసుకునేందుకు కట్టెలు పోగుచేసుకోవడం, సామూహిక ఖననాలు వంటి దృశ్యాలు కనిపిస్తున్నట్టు చెబుతున్నారు. ఈ పరిస్థితి దక్షిణ ఉక్రెయిన్‌కే పరిమితం కాలేదు. ఉత్తరాన ఉన్న చెర్నిహివ్‌లో 3 లక్షల మంది ప్రజలు నివసిస్తుంటారు. యుద్ధం రావడం, అప్రతిహతంగా బాంబులు కురుస్తుండటంతో తీవ్రమైన వేడిగాలులతో జనం విలవిల్లాడుతున్నారు. గ్యాస్, విద్యుత్, నీటి సరఫరాలను ఇక్కడ నిలిపివేశారు. జనం సైతం... ఏళ్ల తరబడి యుద్ధం తరువాత సిరియాలో తలెత్తిన పరిస్థితితో ప్రస్తుతం ఉక్రెయిన్ పరిస్థితిని పోల్చి మాట్లాడుతున్నారు.

# జిల్లాల పునర్విభజనలో నష్టపోయేది ఉద్యోగులే: బొప్పరాజు




విజయవాడ: రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనలో నష్టపోయేది ఉద్యోగులేనని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్త జిల్లాలకు ఉద్యోగుల కేటాయింపులో వారు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన, జిల్లా విభజనలు జరిగినపుడు ఎక్కువగా నష్టపోయేది ఉద్యోగులేనని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడబోయే 13 జిల్లాల ఏర్పాటును తాము కూడా స్వాగతిస్తున్నామని బొప్పరాజు తెలిపారు. ఉద్యోగుల విభజన ప్రక్రియలో ఉద్యోగ సంఘాలను

# కడప కేంద్రంగా పోరుబాట: సోమువీర్రాజు



కడప: రాయలసీమ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం కడప కేంద్రంగా పోరుబాట పడతామని బీజేపీ నేత సోము వీర్రాజు ప్రకటించారు. సీమ ప్రాంత రైతాంగ సమస్యలు, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. అరాచకాలు, అక్రమాలు తప్ప ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రానికి కేంద్రం నిధులు కేటాయిస్తున్నా అభివృద్ధి పనులను చేపట్టడం లేదని ఆయన ఆరోపించారు.



# మనహీరోలు.. యోధురాలు... మగ్బుల్ జాన్




బలవంతుడికి ఎదురు నిలిచి పోరాడటమే విజయం. సమస్య ఎంటీ, ఎదురు ఉన్నది ఎంతటి బలం అనే ఆలోచనలేవీ దరిచేర్చకుండా దేన్నైనా ఎదిరించి బిడ్డల కోసం నిలబడి పోరాడేదే పేగుబంధం. అవును తొలి పోరాటం తల్లే నేర్పుతుంది. శత్రువు ఎంతటి బలశాలి అయినా బిడ్డల కోసం రయ్యిన రంగంలోకి దూకే యోధురాలు తల్లిగాక మరెవరు. అందుకేనేమో తల్లిని మించిన యోధురాలు ఈ లోకంలో లేరనేది. అమ్మంటే రెండక్షరాలే కాదు , బిడ్డల నిండైన జీవితం.జన్మనిచ్చే క్రమంలో మరుజన్మెత్తి ఈ ప్రపంచానికి పరిచయం చేసిన తొలిబంధం, వేలిపట్టి తొలి అడుగు వేయించి, బిడ్డల నవ్వులు, ఎదుగుదల చూసి తన కష్టాన్ని మర్చిపోయే అమాయకురాలు తల్లి. బిడ్డల ఆశలు ఆశయాల కోసం అహర్నిశలు శ్రమిస్తూ , దేశం కానీ దేశంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్న తన బిడ్డలాంటి ఎందరి బిడ్డల కోసమో ముందుకు వచ్చి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అలుపెరుగని పోరాటం చేస్తున్న యోధురాలు మగ్బుల్ జాన్ గారు. మధ్యతరగతి వారు ఉన్నత విద్య అభ్యసించడమే చాలా గొప్ప. అలాంటిది వైద్య విద్య అంటే కోట్లలో మాటలు. కానీ తన కూతురుని డాక్టర్ చెయ్యాలి. పేదవారికి సాయం చెయ్యాలి. వ్యక్తిగత పరిచయంతో చుట్టూ ఉండే పిల్లలకు పుస్తకాలు, చిన్న చిన్న అవసరాలు తీరుస్తూ మానవత్వం చాటుకునే కుటుంబం, వైద్యం రూపంలో జరిగే దోపిడీకి వ్యతిరేకంగా పేద వారికి వైద్యం అందాలనే సంకల్పంతో హిందూపూర్ కి చెందిన ఓ తల్లిదండ్రులు కలలు కన్నారు. అధిక ఫీజులు కట్టలేక, పెద్దస్థాయి వ్యక్తులను కలిసినా ప్రయోజనం లేక వైద్య విద్య కోసం విదేశం పంపారు. ఇక్కడితో పోలిస్తే అక్కడ చాలా చౌక, అలాగే ప్రభుత్వం నుండి వచ్చే స్కాలర్ షిప్ ని నమ్ముకుని కూడా కొంత వారు భరిస్తే, మరికొంత ప్రభుత్వం నుండి విదేశీ విద్యా స్కాలర్ షిప్ రూపంలో వస్తుంది. కాస్త ఓపికబడితే డాక్టర్ అయ్యి తిరిగి దేశం వస్తుంది. కానీ అన్నీ వెనక్కి తిరిగాయి. కరోనా కారణంగా ఉన్న చిన్న షాప్ కాస్తా నష్టాల్లోకి వచ్చింది, కొడుక్కి యాక్సిడెంట్ జరిగింది, ప్రభుత్వం రెండేళ్ళు దాటినా ఇప్పటికీ పైసా కూడా ఇవ్వలేదు. నిమ్మకు నీరెత్తినట్లు వారికేమి పట్టనట్టు తమాషా చూస్తోంది యంత్రాంగమంతా.కూతురు విదేశంలో ఒంటరిగా ఉంది. ఫీజు కట్టకుంటే బయటకు గెంటేస్తారు. అప్పటికే ఆలస్యం, చేతుల్లో డబ్బులు లేవు, ఇల్లు తనఖా పెట్టి అప్పు తీసుకుందామంటే మున్సిపల్ అధికారులు అనుమతించలేదు, బ్యాంకులు లోన్ ఇవ్వలేదు, బయట అన్ని లక్షల రూపాయలు అప్పు ముట్టడం లేదు. ఏ దారీ లేదు ఉన్నది ఒక్కటే ప్రభుత్వం ఇచ్చే స్కాలర్ షిప్, అదొక్కటే ముందున్న మార్గం. ఫిలిపీన్స్ లో చదువుతున్న మగ్బుల్ జాన్ గారి కూతురు రూబియా ఖానమ్ ని హాస్టల్ నుండి బయటకు పంపారు, సెల్లార్ లో తలదాచుకుంది. కాలకృత్యాలు తీర్చుకోవాలన్నా దిక్కుతోచని పరిస్థితి. బిడ్డ కష్టం చూసి తల్లి చలించి పోయింది. గత్యంతరం లేదు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, కలెక్టర్, డిప్యూటీ సీఎం అందరినీ కలిశారు. కొన్నిచోట్ల అవమానాలు, చదివించలేనప్పుడు ఎందుకు పంపావంటూ, ఇల్లు అమ్మేసి కట్టుకోపో, రేపు మా పీఏ ని కలువంటూ వినతిపత్రం చూసింది కూడా లేదు కొందరైతే. దేవుడు వరమివ్వాలి అంటే పూజారి అడ్డు అన్నట్లు పీఏ ని కలవడానికే పూటలు పూటలు వేచివుంటే, ఎప్పటికో ప్రత్యక్ష మయిన అయ్యవార్లు అనే మాటలు ,వెకిలిగా నవ్వే నవ్వులు ఆమెను ఎంతగా బాధించాయో మాటల్లో చెప్పలేం. దేశంకాని దేశంలో కన్నబిడ్డ బాధలు, ఒకవైపు ఫీజు కట్టకుంటే వీసా రద్దుచేసి జైలుకి పంపుతాం అని కన్సల్టెన్సీ బెదిరింపులు, గోడు వినని ప్రభుత్వ ప్రతినిధులు. ఇది ఒక్క మగ్బుల్ జాన్ గారి గాథ మాత్రమే కాదు. ఇలాగ కొత్త ప్రభుత్వం వచ్చాక ఈ విదేశీ విద్యా ఉపకార వేతనం రాకపోవడం వల్ల ఇబ్బంది పడే విద్యార్థుల సంఖ్య మూడు వందలపైనే ఉంది.లక్షలాది రూపాయలు అప్పుచేసి పంపారు, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. కొత్త ప్రభుత్వం ఈ పథకాన్ని పట్టించుకోవడం లేదని, అక్కడ విద్యార్థులకు ఫీజులు కట్టలేదని కాలేజ్ యాజమాన్యాలు సరైన వసతి, ఆహారం ఇవ్వకుండ ఇబ్బంది పెడుతున్నాయని గౌరవ ప్రభుత్వ సలహాదారు గారిని కలిస్తే పథకాన్ని కొనసాగిస్తామని మాట ఇచ్చారు కానీ ఏ మాత్రం అమలు అయ్యింది లేదు.తల్లిగా ఎవరికి ఈ బాధ చెప్పుకోవాలి, ఎలా ఫీజు కట్టాలి, ఎందుకు ప్రజా ప్రతినిధులు తమ గోడు పట్టించుకోవడం లేదంటూ ప్రభుత్వం స్పందించాలని ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. మూడు రోజులకు దీక్ష భగ్నం చేశారు. ప్రయోజనం ఏమి లేదు , ఎవరూ స్పందించనూ లేదు. తప్పేది లేదు బిడ్డకు డబ్బు ఏర్పాటు చేయకుంటే ఎలా ,అక్కడ పడే బాధలు చెప్పుకునేవి కాదు అందునా ఆడపిల్ల అని బాధతో భార్యాభర్తలిద్దరూ తన బిడ్డకు ఫీజు కట్టేందుకు డబ్బు లేని కారణంగా మగ్బుల్ జాన్ గారు వారి కిడ్నీ అమ్ముకునేందుకు అనుమతి కోరారు. అప్పటి అనంతపురం కలెక్టర్ గారు స్పందించి ఈ ఫైల్ ను వెంటనే సీఎం గారికి పంపుతాము అని హామీ ఇచ్చారు. అది కూడా జరిగిపోయింది ఏ మార్పు లేదు. ఇక తప్పని పరిస్థితుల్లో ఒక సీఎం మాత్రమే తమని ఆదుకోగలరని హిందూపూర్ నుండి సచివాలయంకి నిరాహార యాత్ర పేరుతో స్కూటీపై బయల్దేరారు. కష్టం చెప్పుకునేందుకు కూడా అనుమతి లేదని అరెస్ట్ చేశారు. అయినా పోరాడి సచివాలయం చేరితే కనీసం ముఖ్యమంత్రి గారి వరకు చేరే అవకాశం కూడా లభించలేదు.ప్రభుత్వం న్యాయం చేయాలని చేసే ఏ పోరాటమైనా ప్రభుత్వాన్ని ఏర్పరచిన పార్టీ మీద కాదు, తమకు వచ్చే పథకాన్ని అమలు చేసి తమ బిడ్డలను కాపాడాలని. సాయం చేయమని, రాజు చూపు వారిపై పడితే వారి కష్టం తీరుతుందని మాత్రమే. కానీ మగ్బుల్ జాన్ గారికి వ్యక్తిగత కష్టాలను తెచ్చిపెట్టింది. అక్కడి ఒక రాజకీయ పార్టీ నాయకుడు వారి ఈ పోరాటం విరమించుకోవాలి, లేకుంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని చెప్పడమే గాక, వారికి తిండిపెట్టే షాప్ ఖాళీ చేయించారు. ఒకవైపు కొడుకు యాక్సిడెంట్ జరిగి కోమాలో వున్నాడు, అయినా ఒత్తిడులు తగ్గలేదు, షాప్ ఖాళీ చేయాల్సి వచ్చింది. మగ్బుల్ జాన్ వేరే రాజకీయ పార్టీ అంటూ దుష్ప్రచారం సాగింది. బిడ్డ కోసం చేసే పోరాటంలో అనేక దూషణలు. ఎంతకీ పోరాటం వీడకపోయే సరికి, ఆఖరికి మీ పాప వరకు విడిగా సాయం చేస్తాము, ఉద్యమాన్ని వదిలేయండి అనే మాట. అప్పటికే ఎందరో తల్లిదండ్రులు ఇలా బాధ పడుతున్నారు. ఒక్కొక్కరు ముందుకు వచ్చారు. ఇప్పుడు తప్పుకుంటే తన కూతురు బాగుంటుంది కానీ మిగతా బిడ్డల కష్టం ఎలా..? వారి బాధలు, అప్పుడు మగ్బుల్ జాన్ గారు వారి అమ్మాయితో మాట్లాడారు, ఉద్యమం నుండి తప్పుకుంటే నీకు డబ్బు కడతారు అంట, కానీ ఉద్యమం చేస్తే నీలాంటి చాలా మందికి సాయం అందుతుంది ఏం చెయ్యమంటావని. ఉద్యమం చెయ్యమ్మా నేను ఈ బాధలు కొద్దిరోజులు భరిస్తాను. నాతోపాటు ఇక్కడ నాలాంటి పిల్లలు చాలామంది ఉన్నారని కూతురు చెప్పిన మాటలు కన్నీరు కారుతున్న ఆమె గుండెకు ఓ బలం అయ్యింది. ఒక్కో విద్యార్థికి 15 లక్షల చొప్పున స్కాలర్ షిప్ ఇచ్చేకంటే 150 కుటుంబాలకు పదివేల లెక్క వేస్తే ఆ ఓట్లన్నీ మావే అవుతాయి. మీ ఒక్క ఓటు కన్నా మాకు అవే ముఖ్యం అనే ఓ నాయకుడి మాటలు తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. "విద్య ,వైద్యం ప్రాథమిక హక్కులు, ప్రభుత్వం వీటిపై కూడా ఇలా ఆలోచిస్తే ఎలా. రెండేళ్ళ నుండి మండల అధికారి నుండి పదవుల్లో వుండే మంత్రుల దాకా ఒక్క సీఎం మినహాయించి అందరినీ కలిశాము. కానీ మా గోడు పట్టలేదు పట్టకపోగా ఇడుపులపాయలో గౌరవ మాజీ ముఖ్యమంత్రి వైయెస్సార్ గారికి 350 మంది విద్యార్థుల తల్లిదండ్రులం వినతిపత్రం ఇచ్చి పాదయాత్రగా బయల్దేరి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి తమ బిడ్డల విషమ పరిస్థితి గురించి చెప్పుకుందాం అనుకుంటే మధ్యలోనే పోలీస్ వారు అక్రమంగా మమ్మల్ని అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ తల్లిదండ్రులు చనిపోయిన అక్కడ నుండి పిల్లలు రాలేని పరిస్థితి. ఉన్న పథకం ఎందుకు అమలు చేయరో తెలియదు. మా పరిస్థితి రామాయణంలో ఉడతలాగా అయ్యింది. ఏదైనా కష్టమొస్తే ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తాం. ప్రభుత్వమే ఇలా ప్రవర్తిస్తే మా గోడు వినే నాథుడు ఎవరు..?" ఇప్పుడు అలాంటి తల్లిదండ్రులందరినీ ఒకేచోట చేర్చి ముందు నిలబడి ఉద్యమాన్ని నడుపుతున్నారు. ఒక్కసారి ముఖ్యమంత్రి గారిని కలిసి ఈ విషయం తెలియచేస్తే వారికి సత్వర న్యాయం జరుగుతుందనే ప్రఘాడ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. పాదయాత్రతో ప్రజల బాధలు తెలుసుకుని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి గారు తప్పక న్యాయం చేస్తారని ఆశిస్తున్నారు. ఇప్పుడు అనేక ప్రజాసంఘాలతో కలిసి పోరాటం చేస్తూ, ముఖ్యమంత్రి గారికి ఈ విషయం తెలిసేదాక , న్యాయం జరిగేదాక పోరాటంలో వెనకడుగు వేయనని తన బిడ్డలాంటి ఎందరో విదేశాల్లో ఇబ్బంది పడుతుంటే రెండేళ్ళ నుండి చోద్యం చూస్తున్న యంత్రాంగం తీరులో మార్పు వచ్చేదాకా పోరాటం
ఆపనని ముందుకు సాగుతున్నారు.

**చిత్రం: పిఎస్.బాబు**
**కథనం: సుబ్బుఆర్వీ**

# జిల్లా కేంద్రాన్ని సాధించి తీరుతాం: జేఏసీ నేతలు



నరసాపురం, మార్చి 12 (ప్రజాపాలన ప్రతినిధి) నర్సాపురంలో జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా శనివారం అఖిలపక్ష నేతలు మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ శాసనసభ్యుడు బందారు మాధవనాయుడు, నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, జేఏసీ కన్వీనర్ నెక్కంటి సుబ్బారావు, తదితరులు చెవిలో పువ్వులు ధరించి పువ్వులు అరటిపళ్లు అమ్ముతూ తమ నిరసనను వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ తనను రెండు సార్లు గెలిపించిన ప్రజలను మోసం చేసిన స్థానిక శాసనసభ్యుడు ముదునూరి ప్రసాదరాజు, వైసిపి ప్రభుత్వ పెద్దలు జిల్లా కేంద్రాన్ని వేరే ప్రాంతానికి తరలించి నియోజకవర్గ ప్రజల చెవిలో పువ్వులు పెట్టారని విమర్శించారు. గత నలభై రోజులుగా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు జిల్లా కేంద్రం కోరుతూ తమ నిరసనను తెలియజేస్తున్నా స్థానిక శాసనసభ్యుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆయనకు త్వరలోనే గుణపాఠం చెబుతారని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి తక్షణమే నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రాన్ని సాధించేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని వెనకడుగు వేసే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ నేతలు, ఆరేటి మృత్యుంజయరావు, జక్కం శ్రీమన్నారాయణ కోటిపల్లి సురేష్, కొప్పాడ రవీంద్రనాథ్, వనమాల శ్రీనివాస్, కలవకొలను తాతాజీ, దొండపాటి స్వాములు, రెడ్డిం శ్రీను, కొణిదల చిన్ని, భూపతి పండు, పోలిశెట్టి సాంబ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట నియోజకవర్గం పీలేరులో మార్చి 26న పార్స్ రౌండ్ టేబుల్ సమావేశం ...



రాజంపేట(ప్రజాపాలన ప్రతినిధి) :బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు దూసుకుపోతున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నామినేట్ అయిన బహుజన నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని పీలేరు శశి కాలేజ్ లో మార్చ్ 26 న నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి పార్స్ కేంద్ర కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి గూడూరి సీతా మహాలక్ష్మి,పార్స్ ఉపాధ్యక్షుడు పరమ శివన్ తదితరులు హాజరు కానున్నట్లు,వివరాలకు బలరాం, మహమ్మద్ నఫీజ్ లను సంప్రదించవలసిందిగా పార్స్ నాయకులు తెలిపారు.

## విజయవాడ సెంట్రల్ స్టూడెంట్ విభాగానికి అధ్యక్షులుగా షేక్ సాయి సందీప్



మార్చి 12 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) విజయవాడ సెంట్రల్ స్టూడెంట్ విభాగానికి ప్రెసిడెంట్ గా షేక్ సాయి సందీప్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నమ్మి అప్పారావు , విజయవాడ సెంట్రల్ స్టూడెంట్ విభాగానికి షేక్ సాయి సందీప్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో మీ విభాగానికి అర్హులైన నాయకులను గుర్తించి ముఖ్యులతో అనుబంధ విభాగ కమిటీ, అధ్యక్ష, కార్యదర్శులను నియమించి తద్వారా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా షేక్ సాయి సందీప్ను సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు షేక్ సాయి సందీప్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## చండీ శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా నియామకం



మార్చి12, ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి(పార్స్) చండీ శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యరావు బహుజన, చండీ శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా చండీ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్స్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కోలా జనార్థన్, చండీ శ్రీనివాస్ గౌడ్ కి అభినందనలు తెలిపారు. చండీ శ్రీనివాస్ గౌడ్ నియామకం పట్ల పలువురు బహుజనులు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు

## జిల్లాల పునర్విభజనలో నష్టపోయేది ఉద్యోగులే: బొప్పరాజు

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తహశీల్దార్ ఆఫీసు నిర్వహణ ఖర్చులకు చిల్లిగవ్వలేదని ఆరోపించారు. మౌళిక సదుపాయాలు అసలే లేవని, వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తహశీల్దార్ ఆఫీస్‌లో విద్యుత్ నిలిపివేస్తామని ఇప్పటికే విద్యుత్‌శాఖ నోటీసులు ఇస్తోందన్నారు. ప్రభుత్వం బిల్లులను మాఫీ చేయాలని లేదా చెల్లించాలని బొప్పరాజు వెంకటేశ్వర్లు కోరారు.

## టీటీడీ చైర్మన్ కు ఘన స్వాగతం



భీమవరం, మార్చి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం పట్టణంలో శనివారం రాత్రి జరుగుతున్న తిరుమల శ్రీనివాసుని కళ్యాణమునకు ముఖ్యఅతిథిగా టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి హాజరయ్యారు. ముందుగా స్థానిక శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఇంటికి వచ్చిన ఆయనకు గ్రంధి శ్రీనివాస్ ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ దివంగత గ్రంధి వెంకటేశ్వరరావు రాజకీయ జీవితం పలువురికి ఆదర్శమని నియోజకవర్గ ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు, గోపాలపురం శాసనసభ్యులు తలారి వెంకట్రావు, డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహరాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు, డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకట స్వామి, నరసాపురం పార్లమెంటరీ అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, ఎడ్ల తాతాజీలతోపాటు పలువురు నియోజకవర్గ నాయకులు ఉన్నారు.

## జాబ్ ఎక్కడ జగన్.. రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరాం చిన్న బాబు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిది మార్చి12: పాదయాత్రలో జగన్ రెడ్డి నిరుద్యోగ యువత కి హామీ ఇచ్చిన ప్రకారం 2.30 లక్షల ఉద్యోగాలు అసెంబ్లీలో ప్రకటించాలని తెలుగుయువత ఆధ్వర్యంలో నిరుద్యోగ సాధన పోరాట సమితి జరిపిన చలో విజయవాడ ధర్నాలో పాల్గొన్నము అనంతరం పోలీసు వారు అక్రమ అరెస్టులు చేసి గన్నవరం నియోజకవర్గం ఉంగుంటూరు పోలీస్ స్టేషన్ తరలించారు వీరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కవులూరిరాజ చంద్రమౌళి (రాజ) గారు బొల్ల రామకృష్ణ గారు విజయవాడ పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి మదల హరిచరణ్ (కిట్టు) సోషల్ మీడియా కోఆర్డినేటర్ భాస్కర్ రావు తిరువూరు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్, నరేష్, నాగుల మీరా

## మిర్చి రైతుల చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని భగ్నం చేయడం దారుణం



ప్రకాశంజిల్లా, ప్రజాపాలన ప్రతినిది: తామర పురుగు ఆశించడం వల్ల నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలని రైతులు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని భగ్నం చేయడం కాకుండా వారిని అరెస్టు చేసి అక్రమంగా నిర్భధించడం సరైన విధానం కాదని ప్రకాశంజిల్లా కిసాన్ సంయుక్త మోర్చా నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ప్రకాశంజిల్లా ఒంగోలు కలెక్టరరేట్ ఎదుట ప్రకాశంజిల్లా కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను నిలువునా మోసం చేసిందని అన్నారు. తమ పంటలు పాడయ్యాయని కనీసం ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేసే హక్కు కూడా లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష రైతు సంఘాల నాయకులతో పాటు పలు పార్టీల అనుబంధ సంఘ రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పరిపూర్ణ స్వచ్ఛతకు సమిష్టి కృషి చేద్దాం

## 6వ వార్డులో డస్ట్‌బిన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అంబటి



సత్తెనపల్లి: ప్రజాపాలన ప్రతినిధి :పరిపూర్ణ స్వచ్ఛ సత్తెనపల్లి కి సమిష్టిగా కృషి చేద్దామని శాసన సభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 6 వ వార్డు కౌన్సిలర్ సదనం సత్యవాణి ఆధ్వర్యంలో డస్ట్‌బిన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ నియోజకవర్గంలో స్వచ్ఛతలో జిల్లాలోనే ముందువరుసలో ఉండేందుకు నిరంతరం కృషిచేస్తున్నామన్నారు. దాతల సహకారంతో డస్ట్‌బిన్‌లను అందించి, తడిపొడి చెత్తపై నేరుగా గృహిణిలులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వ్యర్థాలను నిర్వహించాల్సిన, వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాల్సిన ఆవస్యకతను ఆయన మహిళలకు స్పష్టంగా తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను వివరించారు. కమీషనర్ షమ్మి మాట్లాడుతూ స్వచ్ఛత, పారిశుద్యం, వ్యర్థాల నిర్వహణపై మన శాసనసభ్యుల వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని వివరించారు. మరే నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యేలు ఇంత బాధ్యతగా, చిత్త శుద్ధితో నిర్వహించడం లేదన్నారు. డస్ట్‌బిన్‌లను సైతం ప్రభుత్వ నిదులతో కాకుండా దాతల సహకారంతో అందిస్తున్నారని వివరించారు. అనంతరం డస్ట్‌బిన్‌ల పంపిణీకి ఆర్థిక సహకారం అందించిన దాతలను ఘనంగా సత్కరించి, సన్మానించారు. హరి మిత్ర మండలి ఆధ్వర్యంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న బండి వెంకట రమణ కు రూ.10, 116లు,వసుకుల కొటేశ్వరమ్మకు రూ.5 116 లు శాసనసభ్యుల వారి చేతుల మీదుగా అందించారు. 6 వ వార్డు పరిధిలో జగనన్న గృహ నిర్మాణం పథకంలో ఇల్లు నిర్మించుకునేవారికి 10 సిమెంట్ బస్తాలు అందిస్తున్నామని నాయకులు సదనం హరి ప్రకటించి, అందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు షేక్ నాగూర్‌మీరాన్, కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## విజ్ఞాన్స్ ఫార్మసీ విద్యార్థినికి బంగారు పతకం



పొన్నూరు మార్చ్12( ప్రజా పలన ప్రతినిధి) :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలకు చెందిన పుట్ట చంద్రలేఖకు జేఎన్‌టీయూ కాకినాడ నుంచి బంగారు పతకం లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినికి ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాకినాడ జేఎన్‌టీయూ నిర్వహించిన 8వ స్నాతకోత్సవంలో విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ పూర్తి చేసిన పుట్ట చంద్రలేఖకు బంగారు పతకాన్ని అందజేసిందని వెల్లడించారు. ఈమెకు 2016-2020 సంవత్సరాల అకడమిక్ ఫార్మసీ విభాగంలో జేఎన్‌టీయూ కాకినాడ పరిధిలోని అన్ని కాలేజీలలోని విద్యార్థుల కంటే ఎక్కువ మార్కులు (88.76 శాతం) సాధించినందుకు ఈమెకు బంగారు పతకం లభించిందని తెలియజేసారు. ప్రస్తుతం ఈమె నైపర్-గౌహతిలో ఫార్మాస్యూటికల్స్ విభాగంలో ఎంఎస్ చదవుతుందని తెలియజేసారు. బంగారు పతకం సాధించిన పుట్ట చంద్రలేఖను విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, కళాశాల అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## వంగలపూడి అనిత పై వైసీపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలు దారుణం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 12: గుడివాడ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహిళా విభాగం అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యే దళిత మహిళ అయిన టిడిపి నాయకులు వంగలపూడి అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని, ఆమె ఖండించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు తూము పద్మజా, మహిళా విభాగం నేతలు రోజా రాణి, సభ్యులు సిరిపురపు తులసిరాణి, అసలేటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా 12వ ఆవిర్భావ దినోత్సవం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి12: వైకాపా 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ వద్ద దివంగత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి రాష్ట్ర వైయస్ ఆర్ సిపి పొలిటికల్ అడ్వైజరీ కమిటి సభ్యులు డా.దుట్టా రామచంద్ర రావు ,రాష్ట్ర వైయస్ ఆర్ సిపి వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ గోసుల శివభరత్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో బాపులపాడు జడ్పీటీసీ సభ్యురాలు కొమరవెల్లి గంగా భవానీ, బాపులపాడు గ్రామ సర్పంచ్ సరిపల్ల కమలాభాయ్ ,బొమ్ములూరు సర్పంచ్ విజయ్ బాస్కర్ కాటూరి, నరసన్నపాలెం సర్పంచ్ అడపా అంజిబాబు గారు. వైయస్ ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## దేవాలయాల్లో ఎటువంటి అవినీతి జరిగిన ఉపేక్షించేది లేదు: టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి12:రాష్ట్రంలోని దేవాలయాల్లో ఏటువంటి అవినీతి కార్యక్రమాలు జరిగిన ఉపేక్షించేది లేదని , ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రశస్తి లేదని టిటిడి ఛైర్మన్ వై.వి సుబ్బారెడ్డి అన్నారు. హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి ఆలయంలో వై.వి సుబ్బారెడ్డి , దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు , దెందులూరు ఎమ్మెల్యే కొఠారి అబ్బయ్య చౌదరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు విజయవాడ హనుమాన్ జంక్షన్ వస్తుండుగా వేలేరు అడ్డరోడ్డు వై.వి సుబ్బారెడ్డి , మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావులకు ఎమ్మెల్యే కొఠారి అబ్బయ్య చౌదరి , అప్పనప్రసాద్ , ఆళ్ల సతీష్ పలువురు ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి ర్యాలీ గా అభయాంజనేయ స్వామి అలయంకి చేరుకున్నారు. అలయ వేదపండితులు , కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలువురు. అభయాంజనేయడికి పూజలు అనంతరం వై.వి సుబ్బారెడ్డి , మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు , ఎమ్మెల్యే కొఠారి అబ్బయ్య చౌదరికి అలయ అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి వారి చిత్రపటం అందజేశారు. ఎంతో ప్రసిద్ధి చెందిన అభయాంజనేయ స్వామి దర్శించుకోవటం సంతోషంగా ఉందన్నారు. స్వామి ఆశీస్సులుతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. నూతన ఏర్పాటైన ఆలయ కమిటీ పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. అభయాంజనేయ స్వామి అలయం నగల వ్యవహారం పై వై.వి సుబ్బారెడ్డి స్పందిస్తూ అలయాల్లో దోపిడి , నగల మాయం అక్రమాలకు జరిగిన , రాష్ట్ర ప్రభుత్వం నేరస్తులను ఒదిలిపెట్టే ప్రసక్తే లేదని తేగిసి చెప్పారు. ఇటువంటి జరిగినప్పుడు నిజనిర్ధారణ చేసుకోవటం , పూర్తి స్థాయి లో విచారణ చేపడతామని , నిజ నిరూపన అయితే ఎంతటి వ్యక్తులైన కఠిన చర్యలు తప్పవన్నారు.

## అశుతోష్ మిశ్రా కమిటి సిఫార్సుల రిపోర్ట్ అమలు చెయ్యాలి



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : మున్సిపల్ రంగం తో పాటు ఇతర రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులకు అశుతోష్ మిశ్రా కమిటీ సిఫార్సుల మేరకు సమయ (టైం స్కేల్) జీతాలు రూ. 20, 000/-లు మరియు కరువు భత్యం చెల్లించాలని పీవీ రావు మాల మహానాడు కృష్ణా జిల్లా అధ్యక్షుడు గోగులమూడి రాజు డిమాండ్ చేశారు . సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గతంలో సుప్రీం కోర్టు చెప్పిందని ఇప్పుడు అదే మాటను అశుతోష్ కమిటీ కూడా చెప్పిందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చెయ్యాలని కోరారు . వీరిని మన రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ నుండి మినహాయించి ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని కోరారు . సి పి ఎస్ రద్దు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలపెట్టుకోవాలని పర్మినెంట్ కార్మికులకు జి ఎఫ్ టి అకౌంట్లు, హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు . స్కూల్ స్వీపర్స్ కు కనీసవేతనం ఇవ్వాలని కోరారు . తదితర డిమాండ్స్ పరిష్కారం కోసం చేస్తున్న దశల వారి ఆందోళనలో రిలే నిరాహారదీక్షలకు ఆంధ్ర ప్రదేశ్ పివి రావు మాల మహానాడు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు గోగులమూడి రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కైలే అనిల్ కుమార్



పామర్రు ప్రజా పాలన ప్రతినిధి మార్చి 12 :కృష్ణా జిల్లా,పామర్రు నియోజకవర్గం,తోట్లవల్లూరు మండలంలోని రొయ్యూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 12వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం రొయ్యూరు - కంకిపాడు జిల్లా పరిషత్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కైలే అనిల్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్న మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు...

## సబ్సిడీపై రైతులకు వరి కోత యంత్రాలు పంపిణీ చేసిన కిలారి



పొన్నూరు మార్చ్12( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు సబ్సిడీపై వరి కోత యంత్రాలు శనివారం ఎమ్మెల్యే కిలారి రోశయ్య పంపిణీ చేశారు. స్థానిక వ్యవసాయ కేంద్రంలో వ్యవసాయ సంచాలకులు సి హెచ్. తిరుమలదేవి ఆధ్వర్యంలో రైతులకు వరి కోత యంత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతు సంక్షేమమే దేశానికి మూలమని రైతు సుభిక్షంగా ఉంటే పల్లెసీమలు సుభిక్షంగా ఉంటాయని ఆయన అన్నారు. ఆయా గ్రామాల రైతులకు వరి కోత యంత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామస్థులకు, రైతులకు ఏర్పడిన సమస్య ను పరిష్కరించిన సర్పంచ్ కమలకిరణ్



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి 12: బాపులపాడు మండలంహనుమాన్ జంక్షన్ గ్రామస్థులకు, రైతులకు ఏర్పడిన సమస్య ను సర్పంచ్ సరిపల్లి కమలా కిరణ్ పరిష్కరించారు. బాపులపాడు మండలం బాపులపాడు గ్రామంలోని జగనన్న లేవుట్ కి పక్కనే ఉన్న పొలానికి సరిహద్దుల్లో విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాలు వేస్తుండడంతో ఇళ్లస్థలల లబ్ధిదారులు వ్యతిరేకించారు. ఈ లైన్ వల్ల ఇళ్లకు అనుకొని ప్రమాదం చోటుచేసుకుంటుందని లబ్ధిదారులు వాపోయారు. అదేవిధంగా పక్కనే ఉన్న రైతులు కూడా వ్యతిరేకించారు. గ్రామస్థులు సమస్య తెలుసుకొన్న సర్పంచ్ కమలా కిరణ్ వెంటనే స్పందించి ఇ.ఓ ప్రసాద్ ని వెంటబెట్టుకుని వెళ్లి ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. లబ్ధిదారులకు, రైతులకు ఇబ్బందిగా మారిందని, విద్యుత్ లైన్లను లేవుట్ కి బయటవైపు ఖాళీగా ఉన్న స్థలం నుండి వేయాలని సర్పంచ్ కమలా కిరణ్ లేఅవుట్ మాప్ లో మార్క్ చేసి వివరించి ఉన్నత అధికారులను కోరగా ఉన్నత అధికారులు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి సహకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కమలా కిరణ్ మాట్లాడుతూ సమస్య గురించి చెప్పిన వెంటనే సానుకూలంగా స్పందించి మా అభ్యర్థను మన్నించినందుకు ఎంపీడీఓ ప్రసాద్, తహశీల్దార్ కిరణ్, విద్యుత్ అధికారి ఏడి రామయ్యా లకు కృతజ్ఞతలు తెలియజేసారు..

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం



పొన్నూరు మార్చి12( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం వైయస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి రోశయ్య పాల్గొన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేసి ఘన నివాళులర్పించారు . అనంతరం ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న వైసిపి పార్టీ 12 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నాయకులకు కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో పదకొండేళ్ల సంక్షేమ పాలన వంద శాతం నెరవేరుతుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమేష్, ఎంపిపి భవనం పద్మలీల, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని సంబరాలు చేశారు.

## ఘనంగా వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పిట్టలవాని పాలెం(ప్రజాపాలన): వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల అధ్యక్షులు వైసీపీ మండల కన్వీనర్ షేక్ బాజీ ఆధ్వర్యంలో శనివారం పిట్టలవానిపాలెం మెయిన్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి మాట్లాడారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు, సంక్షేమ పథకాలు కొనసాగించడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు.2014 ఎన్నికల్లో కొద్దిపాటి మెజార్టీతో అధికారం కోల్పోయిన నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ, సుధీర్ఘ పాదయాత్ర చేయటం వల్ల 2019లో 151 సీట్లు తో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలవడం జరిగిందన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేస్తున్నామని పార్టీ నాయకులు అభిమానుల మధ్యన 12వ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ పార్టీలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ ప్రభుత్వ పరంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేలా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,ఎంపీటీసీలు, సర్పంచ్ లు, అభిమానులు పాల్గున్నారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 13, మార్చి 2022

# సమాఖ్య స్ఫూర్తికి సమాధి

దేశపాలన సమాఖ్య స్ఫూర్తితో నడుస్తుందా? తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు రూపొందించిన గణతంత్ర దినోత్సవ శకటాలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఇది, బీజేపీయేతర పార్టీల పాలనలో ఉన్న ఆ రాష్ట్రాలపై కేంద్రం దాడిగానే ప్రజలు భావించడంలో ఆశ్చర్యం లేదు. రాజ్యాంగ ప్రమాణాలు, నియమాలకు విరుద్ధంగా రాష్ట్రాల హక్కులను బలహీనపరుస్తుండడంపై పలువురు ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లో మోదీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. భారత సమాఖ్య విధానంపై ప్రప్రథమ ప్రధాన దాడి 1959లో కేరళలో ఇఎంఎస్ నంబూద్రిపాద్ నాయకత్వంలోని కమ్యూనిస్టు ప్రభుత్వంపై జరిగింది. అధికరణ 356 (రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడంలో కేంద్ర ప్రభుత్వ అధికారాలను వివరిస్తుంది)ను ఉపయోగించడం ద్వారా, ప్రజాస్వామ్యబద్ధంగా అధికారంలోకి వచ్చిన తొలి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేశారు. ఆ రాజ్యాంగ అక్రమాన్ని ప్రోద్బలించినవారు కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరాగాంధీ, కేంద్ర హోం మంత్రి గోవింద్ వల్లభ్ పంత్. నాడు ప్రధానమంత్రిగా ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ సమున్నత చరిత్రకు అదొక కళంకంగా మిగిలిపోయింది. నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్న 17 ఏళ్ళ కాలంలో అధికరణ 356ను మొత్తం ఎనిమిదిసార్లు ప్రయోగించారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయిన తరువాత ఆ అధికరణను తరచుగా ఉపయోగించారు. ఒక అంచనా ప్రకారం ఇందిర ప్రధానిగా ఉన్న రెండు కాలాల (తొలుత 1966– 77 పిదప 1980–84 సంవత్సరాల మధ్య)లోనూ అధికరణ 356ను మొత్తం 50 సార్లు ప్రయోగించారు. సంవత్సరానికి సగటున 3 సార్లు కంటే ఎక్కువగా '356' అమలులోకి వచ్చింది. ముఖ్యంగా రెండు దశలలో అధికరణ 356ను నిర్నిరోధంగా ఉపయోగించారు. తొలుత 1970–71లోనూ, మలిసారి 1980లోనూ అది జరిగింది. 1969లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చీలిక అనంతరం రాష్ట్ర ప్రభుత్వాలలో తన వర్గానికి ఆధిపత్యం సమకూరేందుకు ఇందిర సకల ప్రయత్నాలూ చేశారు. 1977లో అధికారాన్ని కోల్పోయి 1980లో మళ్ళీ అధికారంలోకి వచ్చిన ఇందిర కాంగ్రేసేతర రాజకీయ పక్షాల మద్దతుతో నడుస్తున్న వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను బర్తరఫ్ చేసేందుకై ఆమె ఆ అధికరణను తరచు ఉపయోగించుకున్నారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వం 1989 సార్వత్రిక ఎన్నికలలో ఓడిపోవడంతో భారత రాజకీయాలలో ఇందిర శకం అంతమయింది. రాజీవ్ గాంధీ అధికారంలోకి వచ్చిన దరిమిలా పాతిక సంవత్సరాల పాటు సంభవించిన రాజకీయ పరిణామాలను ఒకసారి సింహావలోకనం చేసుకుంటే ఆ కాలం భారత సమాఖ్య విధానంలో స్వర్ణయుగంగా అభివర్ణించవచ్చు. లైసెన్స్–పర్మిట్‌రాజ్ వ్యవస్థ కూలిపోయింది. సార్వత్రిక ఎన్నికలలో ఏ ఒక్క పార్టీకి పూర్తి మెజారిటీ ఇవ్వకుండా దేశ పౌరులు అపూర్వ ప్రజాస్వామిక వివేకాన్ని ప్రదర్శించారు. అదే కాలంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాయి. పాలనలో సహకార భావన విలసిల్లింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం గౌరవించుకున్నాయి. 2014 సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ గెలవడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. భారత సమాఖ్య విధానానికి అపాయం వాటిల్లింది. ఏడున్నర సంవత్సరాల మోదీ పాలనలో అధికరణ 356ని ఎనిమిదిసార్లు ప్రయోగించారు. సంవత్సరానికి ఇంచుమించు ఒకసారి దాన్ని ప్రయోగించారు. అధికరణ 356ని ప్రయోగించడమనే ప్రమాణాన్ని ఆధారంగా చూస్తే రాష్ట్రాల హక్కులను గౌరవించడంలో ఇందిర కంటే మోదీయే ఎక్కువ గౌరవప్రదంగా వ్యవహరించారని చెప్పవచ్చు. అయితే పలు ఇతర విధాల మన సమాఖ్య విధానాన్ని ఆయన బలహీనపరిచారని చెప్పితీరాలి. మరే ఇతర ప్రధానమంత్రి కంటే ఆయనే మన సమాఖ్య పాలనకు ఎక్కువ చేటు చేశారు. ఐదు విధాలుగా సాగిన ఆ హానికర పాలనను మరింత వివరంగా చూద్దాం. ప్రధాన విధానాలను, ముఖ్య చట్టాలను వాటిని అమలుపరచవలసిన రాష్ట్రాలను సంప్రదించకుండా రూపొందిస్తున్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇటీవల ఉపసంహరించుకున్న మూడు సాగు చట్టాలే ఇందుకొక ఉదాహరణ. అలాగే విద్య, సహకార సంఘాలు, బ్యాంకింగ్ మొదలైన వాటికి సంబంధించిన నిర్ణయాలను కూడా కేంద్రమే స్వయంగా తీసుకుని వాటిని రాష్ట్రాలపై రుద్దుతోంది. ఇది సమాఖ్య విధాన స్ఫూర్తిని పూర్తిగా మంటగలపడమే కాదూ? రెండోది శాంతిభద్రతలు. ఇది రాష్ట్రాలకు సంబంధించిన అంశం. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల స్వతంత్ర ప్రతిపత్తిని బలహీనపరిచింది. తమ అధికార పరిధిలోని ప్రాంతాలలో స్వతంత్రంగా చర్యలు చేపట్టలేని పరిస్థితిని మోదీ సర్కార్ కల్పించింది. రాజకీయ అసమ్మతిని అణచివేసేందుకు 'ఊపా'ను విచక్షణారహితంగా ప్రయోగించింది. జాతీయ దర్యాప్తు సంస్థకు విస్తృత అధికారాలు కల్పించింది. రాష్ట్రాలను సంప్రదించడం ద్వారా దేశాన్ని కలసికట్టుగా నడిపించేందుకు కొవిడ్ ఉపద్రవం ఒక అవకాశాన్ని కల్పించింది. అయితే మోదీ ప్రభుత్వం మొదటి నుంచీ ఏకపక్షంగా వ్యవహరించింది. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంతవరకు కొవిడ్‌ను ఒక మహమ్మారిగా ప్రకటించడాన్ని వాయిదా వేసింది. ఆ తరువాత కేవలం నాలుగు గంటల వ్యవధిని మాత్రమే ఇచ్చి లాక్‌డౌన్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వాలను మాత్రమే కాదు, కేంద్రమంత్రి మండలిని కూడా సంప్రదించకుండానే లాక్‌డౌన్‌ను ప్రకటించారు లాక్‌డౌన్‌తో పాటు 'జాతీయ విపత్తు నిర్వహణ చట్టం' (ఎన్‌డిఎమ్‌ఏ)ను కూడా ప్రయోగించారు. ఈ విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించనే లేదు. మూడోది –తనను వ్యతిరేకిస్తున్న రాజకీయ పక్షాలు, రాష్ట్ర ప్రభుత్వాలను బలహీనపరిచేందుకు సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మొదలైన దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటుంది. నాలుగోది– తనను వ్యతిరేకిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై ఒక పద్ధతి ప్రకారం దాడి చేసేందుకై ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల మద్దతును మోసపూరిత పద్ధతులలో కూడగట్టుకునేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తోంది. స్వతంత్ర భారత ఐఏఎస్, ఐపీఎస్ వ్యవస్థల స్రష్ట సర్దార్ వల్లభ్ భాయి పటేల్. ఆ అధికారులు పాలనా దక్షత కలిగివుండి కేంద్రం, రాష్ట్రాల మధ్య వారధులుగా ఉండాలని ఆయన భావించారు. అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల స్వార్థపర ఆదేశాలకు అనుగుణంగా కాకుండా రాజ్యాంగానికి నిబద్ధమై ఆ అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని సర్దార్ పటేల్ నిర్దేశించారు. ఇప్పుడు ఆయన స్థానంలో ఉన్న పెద్ద మనిషి తన అధికారుల నుంచి వ్యక్తిగత, సైద్ధాంతిక విధేయతను డిమాండ్ చేస్తున్నారు. బెంగాల్, మహారాష్ట్ర తదితర బీజేపీయేతర ప్రభుత్వాల పాలనలో ఉన్న రాష్ట్రాలలోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కేంద్రానికి అనుకూలంగా వ్యవహరించేలా ఒత్తిడి చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర సంబంధాలలో సామరస్యం కొరవడేలా చేస్తున్నారు. మరింత స్పష్టంగా చెప్పాలంటే రాజ్యాంగబద్ధ పాలన భావనకు విరుద్ధంగా మోదీ సర్కార్ వ్యవహరిస్తోంది. ఐదోది– ప్రధానమంత్రి వ్యక్తిపూజను పెంపొందించడం.

# మార్పును సాధించని ఓటర్లు




ఒకప్పుడు రాజ్యాధికారాన్ని దైవదత్త హక్కుగా భావించేవారు. కాలక్రమంలో ప్రపంచవ్యాప్తంగా దాదాపుగా అన్ని దేశాలలోనూ ఆ భావనను వదిలివేశారు. రాచరిక పాలన స్థానంలో పలు పాలనా విధానాలు అమల్లోకి వచ్చాయి. ప్రజాస్వామ్యం వాటిలో ఒకటి. మానవులు తమ శ్రేయస్సుకు నిర్మించుకున్న పాలనా విధానమే ప్రజాస్వామ్యం. ఎన్ని లొసుగులు ఉన్నప్పటికీ మిగతా పాలనా పద్ధతుల కంటే ప్రజాస్వామ్యమే ఉత్తమమైనది. కనుకనే స్వతంత్ర భారతదేశం ప్రజాస్వామ్య ప్రభుత్వ విధానాన్ని అనుసరించేందుకు నిర్ణయించుకుంది. ఇటీవల ఐదు రాష్ట్రాలలో జరిగిన శాసనసభా ఎన్నికల ఫలితాలను చూశాం. అవి ఒక చేతికి ఉండే ఐదు వేళ్ళ లాగా భిన్నంగా ఉన్నాయి. మూడు రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల ఫలితాలను నేను నిశితంగా గమనించాను. కనుక నా వ్యాఖ్యలను ఆ మూడు రాష్ట్రాలకే పరిమితం చేస్తాను. దేశంలో అత్యధిక జనాభా గల ఉత్తర్‌ప్రదేశ్, సరిహద్దు రాష్ట్రమైన పంజాబ్, పశ్చిమ తీరాన ఉన్న చిన్న రాష్ట్రం గోవా అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. యూపీ అసెంబ్లీలో 403 స్థానాలు, పంజాబ్ శాసనసభలో 117 స్థానాలు, గోవా విధానసభలో 40 స్థానాలు ఉన్నాయి. ఈ మూడు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన కథనంలోని ఒక ఉమ్మడి అంశం 'మార్పు – నిరంతరత'. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు చాల వరకు మళ్లీ అధికారానికి రావాలని కోరుకున్న పార్టీ భారతీయ జనతా పార్టీ. మార్పును కోరుకున్న పార్టీ కాంగ్రెస్ పంజాబ్‌లో మినహా ఇతర రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలే విజయం సాధించాయి (పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించింది). అంటే మార్పుపై నిరంతరత గెలిచింది. మార్పును వ్యతిరేకించిన భారతీయ జనతా పార్టీయే తిరుగులేని విజేత అయింది. గోవాలో సైతం ప్రభుత్వం మారాలని పలువురు కోరుకున్నారు. ప్రభుత్వం మార్పుకు అనుకూలంగా 66 శాతం మంది ఓటర్లు ఓటు వేశారనేది స్పష్టం. అయినా అంతిమ ఫలితం మాత్రం అధికారంలో ఉన్న ప్రభుత్వానికే అనుకూలంగా వచ్చింది. గోవా శాసనసభలోని మొత్తం 40 సీట్ల ఫలితాలు వెలువడిన గంట లోగానే స్థానికులు, పర్యాటకులు యథావిధిగా తమ నిత్య కార్యకలాపాలలో మునిగిపోయారు. మార్పును కోరుకున్న వారే అయినా ఫలితాల పట్ల ఉదాసీన వైఖరితో ఉండిపోయారు. ఓటర్ల నిజమైన ఆరాటాలు ఏమయ్యాయి? ఎన్నికల కోలాహలం అంతా దేని గురించి అన్న ఆశ్చర్యం కలిగింది. దిగ్భ్రాంతికి లోనయిన వారు ముఖ్యంగా మార్పును కోరుకున్న అభ్యర్థులే (వీరిలో ఎనిమిది మంది కాంగ్రెస్ వారు ఉన్నారు). వీరంతా అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎందుకు మారాలో వారు ఓటర్లకు పరిపరి విధాల వివరించారు. అయితే 169 నుంచి 1647 ఓట్ల తేడాతో ఓడిపోయారు. కాంగ్రెస్ అభ్యర్థులు ఎనిమిది మందిలో ఆరుగురు భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల చేతుల్లో ఓడిపోయారు. ఉత్తరప్రదేశ్, పంజాబ్, గోవాలలో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల ప్రయత్నించింది. పంజాబ్‌లో ముఖ్యమంత్రిని సైతం మార్చింది. ఆ రాష్ట్రంలో ప్రప్రథమంగా ఒక దళితుడిని ముఖ్యమంత్రిని చేయడం ద్వారా సంప్రదాయ అధికార వ్యవస్థను సవాల్ చేసింది. మార్పుతో కూడిన నిరంతరతను కాంగ్రెస్ ప్రగాఢంగా కోరుకుంది. అయితే కాంగ్రెస్ పార్టీని గట్టిగా సవాల్ చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ సంపూర్ణ మార్పు అవసరమని వాదించింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆ పార్టీ, బీజేపీతో సహా ప్రతి పార్టీని ఓడించింది. పంజాబ్ అసెంబ్లీలోని 117 స్థానాలలో 92ను ఆమ్ ఆద్మీ పార్టీ కైవసం చేసుకుంది. ఉత్తర్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ 400 నియోజకవర్గాలలో పోటీ చేసింది (ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇన్ని స్థానాలకు పోటీ చేయడం దశాబ్దాల తరువాత ఇదే మొదటిసారి). 40 శాతం నియోజకవర్గాలలో మహిళా అభ్యర్థులను నిలబెట్టింది (మన దేశంలో ఒక రాజకీయ పార్టీ లోక్‌సభ లేదా శాసనసభ ఎన్నికల్లో ఇంతమంది మహిళా అభ్యర్థులను పోటీ చేయించడం ఇదే మొదటిసారి). కాంగ్రెస్ ఇచ్చిన నినాదం 'లడ్కీ హూన్, లాడ్ శక్తి హూన్' (నేను ఒక బాలికను, నేను పోరాడగలను) అసంఖ్యాక మహిళా ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంది. అయితే కాంగ్రెస్ 2.68 శాతం ఓట్లతో రెండు సీట్లు మాత్రమే గెలుచుకుంది. గోవాలో పార్టీ ఫిరాయింపుదారులను తిరిగి చేర్చుకోవడానికి, పోటీ చేసేందుకు టికెట్లు ఇవ్వడానికి కాంగ్రెస్ నిరాకరించింది. యువకులు, విద్యావంతులు, అవినీతి చరిత్ర లేనివారిని మాత్రమే అభ్యర్థులుగా నిలబెట్టింది. గోవా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టే చర్యల గురించి వివరిస్తూ ఒక విపుల ఎన్నికల ప్రణాళికను విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా ప్రచారం నిర్వహించింది. సామాజిక మాధ్యమాల్లో వాద ప్రతివాదాలు చేసింది. చేయనిదల్లా ఓట్లకు డబ్బు చెల్లించకపోవడమే. ఇద్దరు మినహా విద్యావంతులు, అవినీతి చరిత్ర లేని కాంగ్రెస్ అభ్యర్థులు అందరూ ఓడిపోయారు. అత్యంత అవినీతిపరులుగా ప్రజల్లో ముద్ర పడిన మంత్రులు, కనీసం ఎనిమిది మంది ఫిరాయింపుదారులు గెలిచారు. గోవా ఎన్నికల బరిలోకి కొత్తగా ప్రవేశించిన ఆమ్ ఆద్మీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ వరుసగా 6.77 శాతం, 5.21 శాతం ఓట్లు కైవసం చేసుకున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీకి రెండు సీట్లు లభించగా తృణమూల్ కాంగ్రెస్‌కు ఒక్కటీ దక్కలేదు. ఎన్నికల ఫలితాలను నిశితంగా పరిశీలించిన తరువాత నాకు అర్థమయిందేమిటంటే మార్పును కోరుకోనివారు కృతనిశ్చయంతో ఓటు వేశారని నాకు అర్థమయింది. వారిది ఒకటే ఆలోచన. అధికారంలో ఉన్న వారు మళ్లీ గెలవాలని వారు కోరుకున్నారు. ఉత్తర్‌ప్రదేశ్, మణిపూర్, గోవాలలో మార్పును వ్యతిరేకిస్తున్నవారు ఏకాగ్ర చిత్తంలో ఒకే బటన్‌ను నొక్కారు. అయితే మార్పును కోరుకుంటున్నవారు భిన్న బటన్లను నొక్కారు. అంటే వేర్వేరు పార్టీల అభ్యర్థులకు వారు ఓటు వేశారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను, దైవదూషణను, ఉద్యోగాలపై ఇచ్చిన హామీలను నెరవేర్చని వారిని పంజాబ్ ఓటర్లు తీవ్రంగా వ్యతిరేకించారని అర్థమయింది. పేదరికంతో సర్దుకుపోవడానికి, అరకొర విద్యా వైద్య సదుపాయాలను భరించేందుకు ఉత్తర్‌ప్రదేశ్ ఓటర్లు సిద్ధంగా ఉన్నారని నాకు అర్థమయింది. గోవాలో వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుకున్న వారు, పర్యావరణం, సంప్రదాయ విలువలను కాపాడుకోదల్చిన వారు మార్పుకు అనుకూలంగా ఓటు వేశామని భావించారు. అయితే అదే ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం పట్ల వారు ఇప్పుడు భీతావహులు అవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఐదు రాష్ట్రాలలోనూ హిందుత్వ అనుకూల ఓట్లు పెరిగినప్పటికీ, అత్యధిక ఓటర్లు ప్రభుత్వం మారాలని కోరుకున్నారని నేను విశ్వసిస్తున్నాను. చాలామంది మార్పుకు అనుకూలంగా ఓటు వేసినప్పటికీ కృతనిశ్చయంతో ఓటువేయలేదు. పంజాబ్‌లో మినహా ఒకే పార్టీకి ఓటు వేయలేదు. గోవాలో మార్పును కోరుకున్న వారి ఓట్లు మూడు–నాలుగు పార్టీల మధ్య చీలిపోయాయి. మార్పును సాధించడంలో వారు ఓడిపోయారు.

# రంగనాయకమ్మ రష్యానే బలపరచాలి!

తానుశ్రామికవర్గ పక్షపాతినని రంగనాయకమ్మ పదే పదే పునరుద్ఘాటిస్తున్నారు. అందుకు అభినందించాల్సిందే, ఆహ్వానించాల్సిందే. అయితే, పద ప్రయోగాలు, భాష్యాలు చెప్పేటపుడు ఆమె కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆంధ్రజ్యోతిలో మార్చి 2న 'మహా రష్యన్ దురహంకారం' పేరిట రంగనాయకమ్మ రాసిన వ్యాసంలో పొసగని సూత్రీకరణలు ఉన్నాయి. రంగనాయకమ్మగారు ప్రస్తావించిన జాతుల సమస్య మీద ప్రపంచంలో ఏ కమ్యూనిస్టు పార్టీలోనూ జరగనన్ని చర్చలు, వాదోపవాదాలు విప్లవానికి ముందు తరువాత రష్యన్ పార్టీలో జరిగాయి. బోల్షివిక్ పార్టీ ఒక ప్రజాస్వామిక సంస్థ. పార్టీలో లెనిన్ ప్రతిపాదించినా, స్టాలిన్ ప్రతిపాదించినా చర్చల తరువాత ఆమోదం పొందిన వాటినే అమలు చేశారు. అందువలన వాటిని వ్యక్తులకు ఆపాదించటం తగనిపని. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ సైద్ధాంతిక విబేధాలతో చీలిన తరువాత తెలుగునాట రెండు పార్టీలను కొందరు సుందరయ్య పార్టీ, రాజేశ్వరరావు పార్టీ అని పిలవటాన్ని ఆమె గుర్తుకు తెచ్చారు. 'లెనిన్ వ్యతిరేకించిన జాతుల విధానమే స్టాలిన్ ఆధిపత్యంలో కొనసాగింది' అని చెప్పటం అలాంటిదే. జారు కాలంలో మైనారిటీ జాతులను అణచివేసింది నిజం. అందుకే విప్లవం సంభవించక ముందే సోషలిస్టు దేశంలో జాతుల సమస్య పరిష్కారం గురించి పార్టీలో చర్చ జరిగింది. అయినప్పటికీ రష్యన్ రిపబ్లిక్ అని నామకరణం చేసింది లెనిన్ నాయకత్వంలో ఉన్న పార్టీ, ప్రభుత్వమే కదా. దాని అర్థం మహా రష్యన్ దురహంకారానికి లెనిన్ లోనైనట్లా? రిపబ్లిక్‌లకు స్వయం నిర్ణయాధికారం ఉండాలన్న లెనిన్ వైఖరిని కొందరు ఆమోదించకపోయినా మెజారిటీ అంగీకరించారు. 1917 నవంబరు ఏడున రష్యన్ సోషలిస్టు రిపబ్లిక్ ఏర్పడితే, స్వయం నిర్ణయాధికార అవకాశాన్ని వినియోగించుకొని అంతకుముందు స్వయం పాలిత ప్రాంతంగా ఉన్న ఫిన్లండ్ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుంటే లెనిన్ ఆమోదించాల్సి వచ్చింది. తరువాత కూడా అలాంటి అవకాశం కల్పించినా మరొకటేదీ విడిపోలేదు. స్టాలిన్ కాలం నుంచి అనుసరించిన ఆధిపత్య విధానాలు 1991లో వేరుపడిపోవటానికి ఒక ముఖ్యకారణం అని రంగనాయకమ్మ చేసిన సూత్రీకరణకు స్టాలిన్ పట్ల గుడ్డి వ్యతిరేకత తప్ప తర్కబద్ధత కనిపించదు. ఆమెతో సహా కొందరు చెప్పే స్టాలిన్ ఆధిపత్యానికి తలొగ్గి రిపబ్లిక్కులు విధిలేక కలసి ఉన్నాయనుకుందాం. స్టాలిన్ 1953లో మరణించిన తరువాత స్వయం నిర్ణయాధికార కాంక్ష లేదా డిమాండ్ ఎందుకు ఎక్కడి నుంచీ తలెత్తలేదు. రిపబ్లిక్కులకు అసమాన అధికారాలు ఉంటే సమస్య తలెత్తి ఉండేది. లెనిన్ వ్యతిరేకించిన లేదా స్టాలిన్ అమలుపరచిన విధానాలు అనే పద ప్రయోగాలు తప్పే. అవేవీ ఏకపక్షమైనవి కాదు. తప్పయినా ఒప్పయినా పార్టీ తీసుకున్న వైఖరిని అమలు చేశారు. 'ఉక్రెయిన్ ముందుగా దాడి చేయనపుడు రష్యాకు ఆత్మరక్షణ ప్రశ్న ఏమిటి' అని రంగనాయకమ్మ అడుగుతున్నారు. అసలు రష్యా ఆ మాట ఎక్కడ చెప్పింది? చెప్పలేదు, కనుక ఇతరులు చెప్పినదాన్ని ప్రమాణంగా తీసుకోవటం ఏమిటి? 'ఉక్రెయిన్ స్వతంత్ర దేశంగా ఏర్పడిన తరువాత... అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీలతో సంబంధాలు పెట్టుకుంది' అన్నారు. ఇది వాస్తవ విరుద్ధం. ఒక స్వతంత్ర దేశంగా ప్రతి దేశంతో దౌత్య సంబంధాలు పెట్టుకోవటం వేరు, ఒక దేశం లేదా కూటమికి వ్యతిరేకంగా మరో కూటమి వైపు మొగ్గి ఇతర సంబంధాలు పెట్టుకోవటం వేరు. 2013లో ఉక్రెయిన్ అధ్యక్షుడు విక్టర్ ఎన్‌కోవిచ్ ఐరోపా యూనియన్‌తో ఆర్థిక అనుసంధాన ఒప్పందాన్ని తిరస్కరిస్తున్నట్లు ప్రకటించాడు. తొలుత ఆర్థికం పేరుతో సంబంధాలు, తరువాత నాటోలో చేర్చుకోవటం, తద్వారా రష్యా ముంగిటకు తమ సేనలను చేర్చటం... ఇదీ అమెరికా పథకం. దానికి ఎదురుదెబ్బ తగలటంతో సీఐఏ రంగంలోకి దిగి ప్రతిపక్ష పార్టీలతో ప్రదర్శనలు చేయించి తిరుగుబాటును రెచ్చగొట్టింది. ఎన్?కోవిచ్ రష్యాలో తలదాచుకున్నాడు. తరువాత ఎన్నికల్లో తమ అనుకూల ప్రభుత్వాన్ని అమెరికా ఏర్పాటు చేసింది. అసలు సమస్య ఇక్కడి నుంచే ప్రారంభం కాగా, స్వతంత్రదేశంగా ఏర్పడిన వెంటనే అమెరికా తదితర దేశాలతో ఉక్రెయిన్ సంబంధాలు పెట్టుకున్నదని రాయటం వక్రీకరణ. 'రెండవ ప్రపంచ యుద్ధం తరువాత నుంచీ ప్రపంచం మీద పెత్తనం చేసే విషయంలో అమెరికాకి రష్యా ప్రధాన పోటీదారు. అందుకే అమెరికా, రష్యాలను అగ్రరాజ్యాలు అంటారు ఇతర దేశాల వారు. అసలు అనవలసింది రెండూ పెద్ద బందిపోటు ముఠాలు అని...'. ఈ వాక్యం రంగనాయకమ్మ వంటి సీనియర్ కలం నుంచి వెలువడటం ఆశ్చర్యంగా ఉంది. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు సోషలిస్టు సోవియట్ యూనియన్ ఉంది. దానిలో రష్యాతో సహా 15 రిపబ్లిక్కులు ఉన్నాయి. 1991 వరకు అదే కొనసాగింది. సోవియట్ ప్రపంచ పెత్తనం కోసం చూసిందని అమెరికా కూటమి చేసిన ప్రచారాన్ని రంగనాయకమ్మ కూడా వంటపట్టించుకున్నారా? మార్క్సిజాన్ని అధ్యయనం చేసిన తరువాత ఆమె అంతకుముందు చేసిన రచనల్లో కొన్ని పదాలను సవరించారు. కానీ సోవియట్ గురించి పూర్వపు వైఖరితోనే ఉన్నట్లున్నారు. లేకపోతే అమెరికాతో జతగట్టి రెండూ ఒకటే అనటం ఏమిటి? అమెరికా పెత్తనానికి, దుర్మార్గాలకు బలైన కొరియా, వియత్నాం, ఇరాక్, లిబియా, సిరియా వంటి ఉదంతాలున్నాయి. అటువంటి చరిత్ర సోవియట్‌కు గానీ, తరువాత రష్యాకు గానీ ఉందా? శ్రామికవర్గ దృక్పథం కలిగినవారు యుద్ధం పట్ల ఎలాంటి వైఖరిని కలిగి ఉండాలి అని ప్రశ్నిస్తూ రంగనాయకమ్మ చెప్పిన అంశాలు నిజానికి ఆ దృక్పథాన్ని ప్రతిబింబించలేదు. రష్యా పెట్టుబడిదారీ దేశమే, కానీ అన్ని పెట్టుబడిదారీ దేశాలూ దురాక్రమణదారులు కాదు. అమెరికా కుట్రలకు వ్యతిరేకంగా రష్యా ఈ ప్రత్యేక సైనిక చర్యకు పూనుకుంది. ప్రపంచాధిపత్యం కోసం పూనుకున్న అమెరికా కుట్రలను ఎదిరించేందుకు ఒక పెట్టుబడిదారీ దేశంగా రష్యా లేదా మరొకటి ముందుకు వస్తే శ్రామికవర్గ దృక్పథం కలిగిన వారు దానిని బలపరచాలి. మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీతో లెనిన్ బ్రెస్ట్–టోవస్క్ సంధి కుదుర్చుకున్నాడు. రెండవ ప్రపంచ యుద్ధంలో స్టాలిన్ ఒక ఎత్తుగడగా హిట్లర్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. అమెరికా ఇతర పెట్టుబడిదారీ దేశాలనే కాదు, సోషలిస్టు దేశాలనూ వ్యతిరేకిస్తోంది.

## విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నిక



వినుకొండ మార్చి 12 (ప్రజాపాలన ప్రతినిధి): స్థానిక శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆలయంలో శనివారం పట్టణ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నిక ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా కుందుర్తి గోవిందరాజులు, ఉపాధ్యక్షులుగా ఆర్. వెంకటసుబ్బయ్య, వడ్లమాని శివ , సెక్రెటరీగా పి సురేంద్ర , ట్రెజరర్ గా కే. సురేష్ , జాయింట్ సెక్రటరీగా ఎం. వీరాచారి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరియు కార్యవర్గ సభ్యులుగా వి. సతీష్, యమ్. కన్నయ్య, ఎస్. సుబ్రహ్మణ్య చారి, ఎం. బ్రహ్మం ఎం సత్యం, డి. ప్రసాద్, వి. కామేశ్వరరావు,లు ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గోవిందరాజులు మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణ సంఘ పెద్దలు నాపై నమ్మకంతో మరోసారి అవకాశం ఇవ్వడంతో నా బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. సంఘం సభ్యులకు కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

## ఊరు.. వాడ రెపరెపలాడిన వైఎస్సార్సీపీ జెండా..



నరసరావుపేట. మార్చి 12. ప్రజా పాలన ప్రతినిధి. (ప్రజాహితం కోసం వెలిసి.. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ(వైఎస్సార్సీపీ) పన్నెండవ వసంతంలోకి అడుగుపెట్టింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం నరసరావుపేట నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు జరుపుకుంటున్నారు. వాడవాడలా వైఎస్సార్సీపీ జెండాలు రెపరెపలాడుతున్నాయి. శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని ప్రకాష్ నగర్ నందు కల పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వైఎస్ఆర్సీపీ జెండా ను ఎగుర వేసి.. కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న దివంగత నేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. నరసరావుపేట, రొంపిచర్ల మండలాలతో పాటు.. గ్రామాల్లో కూడా పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో సర్పంచ్లు, ఎంపీటీసీలతో పాటు.. గ్రామ పెద్దల సమక్షంలో వేడుకకు ఘనంగా జరిగాయి. జెండాలు ఎగురవేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిట్టిబాబు , మార్కెట్ యార్డ్ చైర్మన్ హనీఫ్ , వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి రమేష్ , షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఖాజావలి మాస్టర్ , స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సుజాత పాల్ , ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ స్వామి మాస్టర్ , సానికొమ్ము కోటిరెడ్డి , శ్యామల శ్రీనివాస రెడ్డి, మూరే రవీంద్రా రెడ్డి , బత్తుల విష్ణు , వేముల శివా , కందుల యజ్రా , పాలపర్తి వెంకటేశ్వర రావు , మల్లెల అశోక్ , బిల్డర్ నరసింహా రెడ్డి , ఎన్ కే ఆంజనేయులు , ఇంజినీర్ కమలాకర్ రెడ్డి , మద్దిరెడ్డి నరసింహా రెడ్డి , చిన్ని వెంకటేశ్వర్లు , మురళి , గాబ్రెల్ , సయ్యద్ ఖాదర్ బాషా , షేక్ ఖాదర్ బాషా , షేక్ బాజీ , కారుమంచి మీరా వలి , లత , కర్నాటి క్రిష్ణ మూర్తి , సానికొమ్ము రమణా రెడ్డి , రాంబాబు , నర్సి రెడ్డి , అచ్యుత్ రావు , నాగేశ్వర రావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## పెయింటింగ్ కార్మికుడి మృతి కి సంతాపం



పొన్నూరు మార్చ్12( ప్రజా పాలన ప్రతినిధి) :స్థానిక 23 వ వార్డు కు చెందిన అక్కి దాసు కిరణ్ కుమార్ (27)పెయింటింగ్ వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇక్కడ పనులు సరిగా లేకపోవడం వల్ల తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నందు పనుల నిమిత్తం వెళ్లి తాడుకు వేలాడుతూ పెయింటింగ్ పనిచేస్తుండగా శుక్రవారం తాడు తెగిపోవడంతో కింద పడి మృత్యువాత పడ్డాడు. అచ్చి దాసు ఉదయ్ కిరణ్ భౌతికకాయాన్ని స్వస్థలమైన పొన్నూరు 23 వ వార్డు కు తీసుకు రావడం జరిగింది. ఉదయ్ కిరణ్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన పెయింటింగ్ యూనియన్ (ఏఐటీయూసీ )అధ్యక్షులు హెర్బజర్ బాబు అసోసియేషన్ కింద 25 వేల 500 రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల బోర్డు నుండి బాధితుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. ఉదయ్ కిరణ్ భౌతికకాయానికి ఏఐటీయూసీ పెయింటింగ్ యూనియన్ నాయకులు బోల్లెద్దు సృజన్ రావు, బాబు, రోశయ్య, డక్కు మల్ల మాణిక్యరావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పేద మహిళకు నిత్యావసరాలు పంపిణీ



పొన్నూరు మార్చ్12( ప్రజా పాలన ప్రతినిధి) :వై యెస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా పొన్నూరు పట్టణం ముస్లిమ్ మైనారిటీ నాయకులు షేక్ నాజర్ బృందం ఆధ్వ ర్యంలో ముస్లిమ్ నిరు పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా నాజర్ మాట్లాడుతూ పేదలకు సహాయం చేయడం కోసం తామంతా ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మయూరి అబ్దుల్లా, ఖయ్యుమ్, మొల్లా కరీమ్, నూర్ మామ, అల్లాబక్షి, గౌస్ బేగ్, ఖాజా, అమీన్, ఇమ్రాన్, సంధాని, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలన అంతా విధ్వంసాలు, కుట్రలు, అక్రమాలు



నరసరావుపేట. మార్చి 12 ప్రజా పాలన ప్రతినిధి.నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్నా ఎస్టీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం. దారునాయక్, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన బాబు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్, నకరికల్లు మాజీ ఎంపిపి కుర్ర నానికా నాయక్, నకరికల్లు టిడిపి నాయకులు మెగావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దారునాయక్ మాట్లాడుతూ వైసిపి పాలన అంతా విధ్వంసాలు, కుట్రలు, అక్రమాలు, మోసపూరిత బడ్జెట్ అని, నిన్న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ను చూసి రాష్ట్ర ప్రజలంతా నవ్వుకుంటున్నారని, అమరావతికి బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించక పోవడం దారుణమన్నారు. గిరిజన తండాల్లో రోడ్లు వేసిన పాపాన పోలేదని, గిరిజన మంత్రి రాష్ట్రాన్ని వదిలేసి జిల్లాకే పరిమితమయ్యారని, జగన్ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీల పై దాడులు, అక్రమ కేసులు పెట్టడం తప్ప అభివృద్ధి చేయటం చేత కాలేదని, రాబోయే ఎన్నికల్లో జగన్ కు ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, మరలా టిడిపి ప్రభుత్వం అధికారం లోకి రావటం ఖాయం అన్నారు. జనార్ధన బాబు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, వైసిపి పాలనలో అభివృద్ధి కుంటూ పడిందని, రైతుల కు ఇబ్బంది పెట్టే ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు లకు న్యాయం చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. కొట్టా కిరణ్ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, బీసీ లను మోసం చేయటం తప్ప జగన్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, ఎస్సి సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిస్తున్న జగన్ రెడ్డి కి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. కుర్ర నానికా నాయక్ మాట్లాడుతూ వైసిపి పాలనలో భూకబ్జాలు, అక్రమ కేసులు పెట్టడం తప్ప, రాష్ట్ర అభివృద్ధి సూన్యం అన్నారు.

## ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకలు



జగ్గయ్యపేట మార్చి 12 ప్రజా పాలన ప్రతినిధి: వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నీ ఆ భావ దినోత్సవ వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో భాగంగా వైసీపీ యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబుఅధ్వర్యంలో పట్టణంలోని పలుచోట్ల బైక్ ర్యాలీలతో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను పూలమాలలతో స త్కరించి నివాళులు అర్పించి తదనంతరం పార్టీ ని యోజకవర్గ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి,కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగిందిఈసందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పార్టీ అని, ప్రజల కోసం పుట్టిన పార్టీ అని, ఈ పన్నెండు ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఉద్యమాలు చేసిన నాయకులు మన వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, తండ్రి ఆశయం కోసం ఆయన పడిన కష్టం చరిత్రలోనే ఆదర్శంగా తీసుకోవాలని, ఆనాటి ప్రతిపక్ష అధికార పక్షాలు ఏకమై ఎన్ని ఇబ్బందులు పెట్టిన, చివరకు జై ల్లో పెట్టించిన దృఢమైన సంకల్పం తో ముందుకు వెళ్లి ఒక బలమైన శక్తి వంతమైన పార్టీ గా వైఎస్సార్ పార్టీ మలిచిన ఘణత జగన్ మోహన్ రెడ్డిదే అని, మీ యొ క్క అండదండలు పార్టీ కి మాపై ఇలాగే ఉండాలని, జగన్ అన్న నాయకత్వం లో మన ఎజెండా ఇలాగే కొనసాగాలని అకాంశించారు. ఈకార్యక్రమంలో కెడిసి సి బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ ,పట్టణ వైసీపీ కౌన్సిల ర్స్, మాజీ కౌన్సిలర్స్, ముఖ్య నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకేంద్రం కోరుతూ 40వ రోజుకు చేరిన దీక్షలు



నరసాపురం, మార్చి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జేఏసీ అధ్యర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లోని దీక్షా శిబిరంలో శనివారం 40వ రోజు నర్సాపురం నియోజకవర్గ అగ్నికుల క్షత్రియ వర్కింగ్ కమిటీ సభ్యులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షలో వేములదీవి సర్పంచ్ ఒడుగు ఏసుబాబు, పొన్నమండ శ్రీనివాసవర్మ, నాగిడి రాంబాబు, పెమ్మాడి కిరణ్, వాతాడి రమేష్, జయరాజు, వేణు, కొప్పాడ సత్యనారాయణ, కొప్పాడ నరేష్, కొల్లాటి ఆది, ఓలేటి దేవిప్రసాద్, కొప్పాడ కనకరాజు, బర్రి రాజకుమార్, తిరుమాని రాంబాబు, ఒడుగు భీమరాజు, ఒడుగు అర్జున్, తదితరులు పాల్గొన్నారు. వీరికి అఖిలపక్ష జేఏసీ నేతలు నెక్కంటి సుబ్బారావు, పొత్తూరి రామరాజు, బొమ్మిడి నాయకర్, కొత్తపల్లి సుబ్బారాయుడు, కోటిపల్లి సురేష్, డాక్టర్ ఇలపకుర్తి ప్రకాష్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆరేటి మృత్యుంజయరావు, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, పోలిశెట్టి సాంబ తదితరులు తమ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు అఖిలపక్ష జేఏసీ నేతలు మాట్లాడుతూ నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ గత నలభై రోజులుగా అఖిలపక్షం ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారని దీనిపై వైసీపీ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం శోచనీయమని అన్నారు.

## తెలుగుదేశం పార్టీ నాయకుల వ్యవహార శైలిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ మార్చ్ 12 ప్రజా పాలన ప్రతినిధి ఇటీవల ముప్పాళ్ల గ్రామంలో జరిగిన మహిళల దాడిఘటన ఈ ప్రాంతంలో పెద్ద సంచలనం సృష్టించింది దీనిపై రెండు రాజకీయ పార్టీ నాయకులు ఎవరికి వారుగా మీ పార్టీ అంటే మీ పార్టీ వారిని అంటున్నారు దానికి స్థానిక ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ స్పంది స్తూముప్పాళ్ళ గ్రామంలో బీసీ మహిళలపై అరాచక దాడి చేసింది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలేనన్నారు.ఘటన జరిగిన వెంటనే మహిళలపై దాడి చేసిన వా రిని కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీ ,డీఎస్పీ లతో మాట్లాడింది ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మో హన్ రావని అయనతెలిపారు.రాజకీయాల్లో గౌరవం గా వ్యవహరించాల్సిన తీరు – మాట్లాడే మాట తీరు తంగిరాల సౌమ్య తెలుసుకొని సరిచేసుకోవాలని ఆ యనచూచించారుగతంలో మేము ప్రతిపక్షంగా ఉండ గా ఎంత హుందాగా, గౌరవంగా వ్యవహరించామో తె లుసుకోవాలన్నారునందిగామ ప్రజలంతా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు వెంటే ఉన్నారన్నారు , నందిగామ లో మళ్లీ –మళ్లీ ,మళ్లీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేస్తుందని అయన తెలిపారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుకలు



నరసాపురం, మార్చి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించడం జరిగిందని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 12 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శనివారం స్థానిక శాసనసభ్యుని కార్యాలయంలో శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు జెండా ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ సుస్థిరమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి వల్లనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఇబ్బందులను చూసి చలించి వారి కష్టాలను తీర్చేందుకు సుస్థిరమైన పరిపాలన అందించాలన్న సంకల్పంతో ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా పరిపాలన అందిస్తున్నారని ప్రసాదరాజు అన్నారు. ప్రజల మనసులో మంచి స్థానం కల్పించుకునేందుకు అహర్నిశలు జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అసెంబ్లీ స్థానాల్లో 151 స్థానాలు సాధించి రాష్ట్రంలో ఎప్పుడూ లేనివిధంగా విజయకేతనం ఎగరవేశారని శాసనసభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కేంద్ర పాలకమండలి సభ్యులు పిడి రాజు, ఎంబీసీ చైర్మన్ పెంద్ర వీరన్న, ఏఎంసీ చైర్మన్ కొల్లాబత్తుల రవికుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ జయరాజు, జిల్లా కార్యదర్శి బర్రి శంకర్, జడ్పిటిసి బొక్కా రాధాకృష్ణ, వైకెయస్, కామన బాల సత్యనారాయణ, చాగంటి సత్యనారాయణ, పప్పుల రామారావు, జాన్ కెనడీ, బుల్లిమస్తాన్, జేవిఆర్, బంధన పూర్ణ, మహిళా అధ్యక్షురాలు కాగితపు సత్యవాణి, పార్టీ పట్టణ అధ్యక్షుడు భూసారపు జయప్రకాష్, దొంగ మురళి కృష్ణ, వంగలపూడి యేసయ్య, గోరు సత్తిబాబు, నడపన చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండలో విశ్వనరుడు గ్రంథ పరిచయం సభ



వినుకొండ మర్చి 12 (ప్రజాపాలన ప్రతినిధి):స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనము లో కవికోకిల గుర్రం జాషువా మేలిమి పద్యాలకు కవి కె. జె .రమేష్ వ్యాఖ్యానం చేసిన గ్రంథం వినుకొండ నుండి విశ్వనరుడు గ్రంథ పరిచయం సభ నిర్వహించారు. అనంతరం కవి కె.జె రమేష్ ను దుశ్శాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సభను సహజకవి జానపద కళా క్షేత్రం అధ్యక్షులు దుబ్బల దాసు నిర్వహించగా విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు భువనగిరి సుబ్రహ్మణ్యం అధ్యక్షులుగా వ్యవహరించారు. ఇంకా ఈ సభలో యస్.టి.యూ. రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు చంద్రజిత్ యాదవ్ ,ఆవుల రమేష్, దిట్టకవి శ్రీనివాస చారి ,కేశవ సూరి పాల్గొని కవి జాషువా ను కొనియాడారు. కవి కే.జే. రమేష్ జాషువా పద్యాలను వ్యాఖ్యానం చేసిన తీరును పలువురు వక్తలు కొనియాడారు. ప్రజామిత్ర నాగేశ్వరరావు మాట్లాడుతూ జాషువా రచనలు ప్రతి విద్యార్థి చదవాలని ఆ దిశగా అందరూ కృషి చేయాలని కవి రమేష్ ను కీర్తించారు. జాషువా సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు సి. హెచ్ జాన్ సుందర్రావు కవి రమేష్ ను జాషువా పద్యాలు ప్రాముఖ్యతను, సమాజంలో వాటి ప్రాముఖ్యతను వివరించారు.

## ఘనంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కంచికచర్ల మార్చి 12 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లో పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారుదివంగత మహా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాబోయే 30 ఏళ్ళు వైయస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందనిభరోసా ని చ్చారు.ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పలువురుని పరామర్శించిన మాధవనాయుడు



నరసాపురం, మార్చి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : మాజీ శాసనసభ్యులు బండారు మాధవనాయుడు శనివారం నియోజకవర్గంలోని పలువురిని పరామర్శించారు. నర్సాపురం మండలం పసలదీవి గ్రామంలో ఇటీవల మరణించిన కొట్టు వెంకాయమ్మ కుటుంబ సభ్యులను బండారు మాధవనాయుడు పరామర్శించారు. లిఖితపూడి గ్రామానికి చెందిన వీరవల్లి సత్యనారాయణ, సరిపల్లి గ్రామానికి చెందిన గంధం నర్సింహారావు భార్య గంధం సీతామహాలక్ష్మీ, గొట్టుముక్కల చిన్ని కుమారుడు శ్రీను, తూర్పుతాళ్ళు చామకూరివారి మెరక గ్రామానికి చెందిన బళ్ళ రామలక్ష్మి ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను మాధవ నాయుడు శనివారం పరామర్శించారు. ముందుగా పితానిమెరకకు చెందిన కంకటాల పెద్దిరాజు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా తూర్పుతాళ్ళు గ్రామానికి చెందిన కరింశెట్టి రామకృష్ణ అనారోగ్యానికి గురయ్యారు. వీరిని బండారు మాధవ నాయుడు కలసి ఆరోగ్య సమాచారం అడిగి తెలుసుకుని పరామర్శించారు.

## నేతి వెంకన్న స్వామి తిరుణాళ్ల వేడుకలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



రాజు పాలెం. మార్చి 12 ప్రజాపాలన ప్రతినిధి: రాజుపాలెం మండలం, దేవరంపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నేతి వెంకన్న స్వామి తిరుణాళ్ల వేడుకలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. మొత్తం 4 శనివారాలు ఈ తిరుణాళ్ల వేడుక జరగుతుండగా, రెండవ శనివారం అయిన ఈ రోజు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు ఎంపీకి ఘనస్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంబటి రాంబాబుతో కలసి ఆలయ కమిటీ సభ్యులతో ఎంపీ సమావేశం అయ్యారు. దేవాలయం అభివృద్ధి విషయాల గురించి చర్చించారు.

## క్రిస్టియన్ పాలెంలో వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నరసరావుపేట,మార్చి 12. ప్రజా పాలన ప్రతినిధి : వై ఎస్ ఆర్ సి పి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక క్రిస్టియన్ పాలెం ఐదవ వార్డు నందు వై ఎస్ ఆర్ సి పి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనీఫ్ , ఎస్సై , వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి రమేష్ మరియు షేక్ కార్పొరేషన్ చైర్మన్ కాజవలి , వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి కందుల ఎజ్రా ,%ంఎ% సెల్ మల్లెల అశోక్, 5 వార్డు ప్రెసిడెంట్ కుక్కల పౌలు, దేవదానం ,బండారు పున్నయ్య, మన్నవ మేరీ బాబు , చావల పుల్లయ్య ,రాఘవులు బండారు మరియదాసు, జండారా సిపల్లి శాంసన్, కొండపాటూరు నాగేశ్వరరావు , యు.పి దాసు తదితర వార్డు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

## సమస్యలను సమరస్యంగా రాజీ పద్ధతులలో పరిష్కరించుకోవాలి : జూనియర్ సివిల్ జడ్జి ఏ తౌషద్ హుస్సేన్



వినుకొండ మర్చి 12 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ మరియు వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఏ.తౌషద్ హుస్సేన్ గారు ఈ రోజు జాతీయ మెగా లోక్ అదాలత్ ను వినుకొండ కోర్టు నందు నిర్వహించినారు. ఈ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన బ్యాంకు కేసులు, ప్రామిసరీ నోట్ , చెక్ బౌన్స్ , మనోవర్తి, బార్య భర్త తగాదాలు, గృహ హింస, విడాకులు, తగాదాలు, ప్రైవేట్ కంప్లైంట్స్,మరియు ఇతర కేసులు ఈ లోక్ అదాలత్ లో రాజీ చేయడం జరిగింది. లోక్ అదాలత్ ను ఎలా సద్వినియోగం చేసుకోవాలో న్యాయ మూర్తి గారు వివరించారు, చట్టాల గురించీ అవగాహన కలిగి వుండాలి అని, చిన్న చిన్న తగాదాలకు పోలీస్ స్టేషన్ లా చుట్టూ,కోర్టుల చుట్టూ తిరిగి తమ విలువైన సమయాన్ని కోల్పోవద్దు అని, రాజీ మార్గమే రాజ మార్గం అని తెలిపారు.సమస్యలను సమరస్యముగా రాజీ పద్ధతులలో పరిష్కరించుకోవాలి అని,వివాదాలకు దూరంగా ఉండాలి అని, చట్టల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని తెలియజేసినారుఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భాను తేజ, సెక్రెటరీ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్, లోక్ అదాలత్ మెంబర్ వి శివశంకర బాబూ,గోపాల కృష్ణమూర్తి,చెన్నకేశవరెడ్డి,సైదరావు, వై శ్రీనివాసరావు,తిరుపతిరావు, శేఖర్బాబు,సీనియర్ మరియు జూనియర్ న్యాయావాదులు,వినుకొండ పట్టణ ,పోలీసులు, కోర్టు సిబ్బంది, పాల్గొని ఈ కార్యక్రమం నిర్వించారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి : నిశ్శంకరావు శ్రీనివాసరావు



వినుకొండ మర్చి 12 (ప్రజాపాలన ప్రతినిధి):మార్చి 14 తేదీన మంగళగిరి నియోజకవర్గం ఇప్పటం గ్రామం లో జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ సభ గురించి చర్చించుటకు వినుకొండ జనసేన పార్టీ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఇంచార్జి నిశ్శంకరావు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆవిర్భావ సభ కు దామోదరం సంజీవయ్య చైతన్య వేదిక గా నామకరణం చేయటం జరిగిందని, జనసేన యొక్క భవిష్యత్ కార్యాచరణను ఈ వేదిక ద్వారా పవన్ కళ్యాణ్ తెలియజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి నక్కా రమణారావు, మండల అధ్యక్షులు సాల్మన్ రాజు, అనిల్, భాస్కర్ నాయక్, నియోజకవర్గ నాయకులు, ఆసా మనోహర్, గండికోట మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ చరిత్రలో పేద వర్గాల వారికి స్వయం ఉపాధి లేకుండా చేసిన ఘనత జగన్ రెడ్డిదే

**రాష్ట్ర బి.సి.నాయకులు లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్**



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి మార్చి12:మొట్ట మొదటిసారిగా రాష్ట్ర బడ్జెట్ చరిత్రలోనే పేద వర్గాల వారికి స్వయం ఉపాధి పథకాలు లేకుండా చేసిన ఘనత జగన్ రెడి దేనని రాష్ట్ర బిసి నాయంకులు, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మాజి డైరెక్టర్ లుక్కా సాయిరామ్ ప్రసాద్ గౌడ్ మండిపడ్డారు.శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2022..2023 బడ్జెట్లో పేద వర్గాల వారికి తీవ్ర అన్యాయం జరిగిందని, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పొందడానికి అవకాశాలు లేకుండా చేశారని అన్నారు. బీసీ కులాలలో 56 కార్పొరేషన్లో, ఎస్సీల్లో 3 కార్పొరేషన్లు, ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ అలాగే అగ్రకులాలకు చెందిన బ్రాహ్మణ, రెడ్డి, కమ్మ ,వైశ్య,కాపు, క్షత్రియ కార్పొరేషన్లకు నిధులు కేటాయించినట్లు చూపించారని,ఈ వర్గాల నిరుద్యోగ యువత అభివృద్ధి జరుగుతుందని ఆశించారు అని కానీ ఆ నిధుల అన్నింటినీ నవరత్నాల పథకాలకు దారి మళ్లిస్తునట్లు బహిరంగంగానే సిగ్గులేకుండా చూపించారని విమర్శించారు.

## జిల్లా వ్యాప్తంగా 16256 కేసులకు మేగా లోక్ అధాలత్



రాజమహేంద్రవరం :ప్రజాపాలన ప్రతినిది : జిల్లా వ్యాప్తంగా పెండింగులో ఉన్న కేసులలో 11, 200 రాజీపడదగ్గ కేసులను, 3,927 ప్రీ లిటిగేషన్ కేసులను, 1,129 ప్రత్యేక తరహా కేసులను గుర్తించి జాతీయ లోక్ అధాలత్లకు రిఫరు చేయడమైనదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు శ్రీమతి ఎం బబిత పేర్కొన్నారు. శనివారం ఆమె స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణం నుంచి తొలుతగా జిల్లాలోని వివిధ ప్రాంతాలలో వున్న న్యాయమూర్తులతో వర్చువల్ విధానంలో లోక్ అదాలత్లు నిర్వహణాంశాలపై సమీక్షించారు, అనంతరం ఆమె జిల్లా కోర్టు నందు 'అజాద్ కా అమృత్ మహోత్సవ్' లో భాగంగా జాతీయ లోక్ అదాలత్ను ప్రారంభించి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్లో కేసులు పరిష్కారం నిమిత్తం 55 లోక్ అదాలత్ బెంచులు ఏర్పాటుచేసామన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి ఈ జాతీయ లోక్ అదాలత్లు నిర్వహించడం జరుగుతోందన్నారు. కేసులు పెండెన్సీని తగ్గించేందుకు న్యాయమూర్తులు న్యాయవాదులు సహకారంతో కృషిచేయాలని ఆమె సూచించారు.న్యాయ స్థానాలలో కేసుల సంఖ్య పెరిగిపోవడం వల్ల పరిష్కారములో జ్యాపాలు జరగకూడదనే సంకల్పంతో ఈ జాతీయ లోక్ అదాలత్లు నిర్వహించడం జరుగుతోందని వాటిని కక్షిదారులు వినియోగించుకొని. తమ కేసులకు సంబందించి అప్పీలుకు ఆస్కారం లేని సత్వర న్యాయం పొందాలని ఆమె అన్నారు. ఈ లోక్ అదాలత్ లలో ఇరువర్గాలకు రాజీ మార్గాము కుదిర్చి కేసులను పరిష్కరించాలనే ఉద్దేశ్యముతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కోర్టులలో పెండింగులో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంటు కేసులు బ్యాంకు కేసులు రాజీపడదగ్గ కేసులు, క్రిమినల్ కేసులు, ఎన్ఐ యాక్టు కేసులు ప్రీలిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి శ్రీమతి కె ప్రత్యూషకుమారి, 10వఅదనపు జిల్లా జడ్జి ఎం నాగేశ్వరరావు, ఎ.సి.పి జిల్లా జడ్జి, యు ప్రసాద్ వివిధ విభాగాలకు చెందిన న్యాయమూర్తులు న్యాయవాదులు, నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ స్థానిక సీనియరు బ్రాంచ్ మేనేజరు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ రూరల్ కార్యాలయంలో చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాజమహేంద్రవరం రూరల్ :ప్రజాపాలన ప్రతినిధి: రూరల్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవము వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కడియం మండలం లో దేవి చౌక్ సెంటర్ నందు రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి, స్థానికులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరము పార్టీ పెట్టినప్పుడు నుండి ఇప్పటి వరకు పార్టీకి అండదండగ ఉన్న కడియపులంక కు చెందిన బొరుసు అప్పారావుని ఘనంగా సత్కరించారు.రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులుకు ఎగ్జామ్స్ ప్యాడ్ లు ఇచ్చుటకు నిర్ణయించి, ముందుగా కడియం జడ్పీ హై స్కూల్ లో గల 191 మంది 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్ లు అందించారు.ఈ కార్యక్రమల్లో రాష్ట్ర కార్యదర్సులు రావిపాటి రామచంద్రరావు మరియు మిందే నాగేంద్ర, శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర, మినరల్ డెవలప్మెంట్ బోర్డ్ డైరెక్టర్ మార్తి లక్ష్మీ,దేవంగా కార్పొరేషన్ డైరెక్టర్ దొంతంశెట్టి వీరభద్రయ్య, హితకరిణి సమాజ్ డైరెక్టర్ సరిత రాణి, మండల వ్యవసాయ చైర్మన్ ఈలి గోపాలం, జిల్లా స్.జి.డ్ చైర్మన్ మూర్తి యాదవ్, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ లు, సొసైటీ బ్యాంక్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు వై.యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరంపాడు తిరునాళ్ళలో ప్రసాదం పంపిణీ



పిడుగురాళ్ల: శనివారం ఉదయం పిడుగురాళ్ల సమీపంలోని దేవరంపాడు లో వెలసిన శ్రీ నేతి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం మరియు 2వ శనివారం తిరునాళ్ళ సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా %ఎ204ూ% జిల్లా గవర్నర్ జులకంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వాసవి క్లబ్ శ్రీనివాస గ్రేటర్, వాసవి క్లబ్ వనిత సంయుక్తంగా దాతలు ఏలూరి శ్రీనివాసరావు, కొనకండ్ల నరసింహారావు సహకారంతో ఉదయం నుండి 10 వేల మంది భక్తులకు పులిహోర, చక్కెర పొంగలి, లడ్డు, గుగ్గిళ్లు, మజ్జిగ మరియు మినరల్ వాటర్ పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుంటూరు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఊర భాస్కరరావు రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రసాదం స్టాల్ ను ప్రారంభించారు. గౌరవ అతిదులుగా ప్రముఖ డాక్టర్లు చింతలపూడి అశోక్ , ప్రముఖ డాక్టర్ మారం ఫణి విచ్చేసారు. జిల్లా గవర్నర్ జులకంటి ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు ఏలూరి శ్రీనివాసరావు కొనకండ్ల నరసింహారావు , గుండా రామారావు , జులకంటి సుబ్రహ్మణ్యం , మారం కోటంజనేయులు మొదలగు దాతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ %ఎ204ూ% జిల్లా గవర్నర్ డా జులకంటి శ్రీనివాస వాసవి క్లబ్ శ్రీనివాస గ్రేటర్ అధ్యక్షులు డా. గుర్రం కృష్ణ కాంత్ వాసవి క్లబ్ వనిత, పిడుగురాళ్ల అధ్యక్షురాలు జులకంటి భువనేశ్వరి పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కట్టమురి శంకరరావు, క్లబ్ సెక్రటరీ ఆత్మకురి రామయ్య, కొనకండ్ల గోపాల్, పసుమర్తి సుబ్రహ్మణ్యం, కరాలపాటి సుబ్బారావు, కొనకండ్ల సీతయ్య , కొనకండ్ల సాంబశివరావు, కొత్త లక్ష్మీ నారాయణ, గ్రంధి పద్మావతి, మారం అంకారావు, కొనకండ్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అపుస్మా ఒంగోలు నియోజకవర్గ నూతన కమిటీ



ఒంగోలు, ప్రజాపాలన ప్రతినిధి: అపుస్మా ఒంగోలు నియోజకవర్గ నూతన కమిటీని శనివారం ఒంగోలు నగరంలోని సంతపేట వీఎస్జీ హైస్కూల్లో ఎన్నుకోవటం జరిగింది. అపుస్మా నూతన కమిటీ అధ్యక్షులుగా నలంధ హైస్కూల్ అధినేత ఎన్. ప్రసాద్, కార్యదర్శిగా ప్రగతి హైస్కూల్ అధినేత పి. పరమేశ్వరరెడ్డి కోశాధికారిగా విజ్ఞాన్ హైస్కూల్ అధినేత కే. మురళీ కృష్ణ, ఉపాధ్యక్షులుగా గాంధీ హైస్కూల్ అధినేత ఎ. శ్రీనివాసరెడ్డి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లుగా ఫేస్ ఎన్నార్ స్కూలు అధినేత పి. నాగేశ్వరరావు, కృష్ణ మెమోరియల్ స్కూలు అధినేత ఐ. జాహ్నవి, చైతన్య స్రవంతి స్కూల్ అధినేత శ్రీనివాసరావు, విక్రమ్ హైస్కూల్ అధినేత ఎం చిరంజీవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అ పుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.సుబ్బారావు, ప్రకాశంజిల్లా అధ్యక్షులు బి. హనుమంతరావు, జిల్లా కార్యదర్శి కె. మాధవరావు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బి. హనుమంతరావు, రాధాకృష్ణ, సుబ్రహ్మణ్యంతో పాటు పలు విద్యాసంస్థల అధినేతలు పాల్గొని వీరిని అభినందించారు. అనంతరం అపుస్మా క్యాలెండర్లను ఆవిష్కరించటం జరిగింది.

## నేతి వెంకన్న స్వామి తిరునాళ్ల వేడుకల్లో పాల్గొన్న అంబటి



రాజుపాలెం, దేవరంపాడు, ప్రజాపాలన ప్రతినిధి : మండలంలోని దేవరంపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ నేతి వెంకన్న స్వామి రెండవ శనివారం తిరునాళ్ల వేడుకలలో శాసనసభ్యులు అంబటి రాంబాబు పాల్గొన్నారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆయనతో పాటు వైకాపా రష్టాకార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, ఏఎంసీ చైర్మన్ రాయపాటి పురుషోత్తరావు, నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి,రాజుపాలెం మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, జడ్పిటిసి దొంతిరెడ్డి సునీత రెడ్డి, తదితరులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకన్న స్వామి వారి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు.ఈ సందర్భంగా వేడుకల నిర్వహణ ను పరిశీలించారు. స్నాన ఘాట్ లను, తలనీల కేంద్రాన్ని పర్యవేక్షించి లోపాలను సవరించాలని ఈఓ శ్రీనివాస్ రెడ్డికి, ఇతర నాయకులకు సూచించారు. అనంతరం భక్తులతో కలిసి స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంబటి బ్రహ్మయ్య,దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, ఈశ్వరరెడ్డి, నల్లబోతు శివన్నారాయణ, చిలక జయపాల్, తులవ జగదీష్ తదితరులున్నారు.

## వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి : మండలకేంద్రంమైన రాజుపాలెంలో వైసీపీ 12 వ అవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సెంటరులో దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి చిత్రపటానికి ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి ,మండలకన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు ,జడ్పిటిసి దొంతిరెడ్డి సునీత శ్రీనివాసరెడ్డి ,మండల అభివృద్ధి కమిటి చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి ,సర్పంచ్ పులిబండ్ల అశోక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి లు,హరి సూరమ్మ నారాయణ , మహబూబ్ సుభాని,పుణ్యాల రామిరెడ్డి ,కేదారి నాగేశ్వరరావు ,జానీ, సుభాని,బాషా,బెల్లంకొండ హుస్సేన్,జరీనా సాదుల్లా ,గౌతకట్ల గురవయ్య , నాగరాజు,పాశం నరసింహారెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు .

## అన్ని కష్టాలను జగన్మోహన్ రెడ్డి ఆత్మస్థైర్యం తోనే ఎదుర్కొన్నారు



నత్తెనపల్లి:ప్రజాపాలన ప్రతినిధి : దేశంలో ఏ రాజకీయ పార్టీ నాయకుడు అనుభవించనన్ని కష్టాలు, ఇబ్బందులు జగన్మోహన రెడ్డి అనుభవించారని, ఆత్మ విశ్వాసంతో కష్టాలను ఎదుర్కొని, ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి అయ్యారని శాసనసభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరణ, అనంతరం జరి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ పరిస్థితుల్లో ఆవిర్భవించిందో మీ అందరికీ తెలుసన్నారు. జన హృదయ నేత వైఎస్ రాజశేఖర రెడ్డి, మరణానంతరం జగన్ మోహన్ రెడ్డిని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ఇబ్బందులకు, ఒత్తిడికి గురి చేసిందన్నారు. ఆ నాటి నుంచే ఆ పార్టీ పతనం ప్రారంభమైంది అని గుర్తు చేశారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పటిస్తుందన్నారు. బడుగు, బలహీనవర్గాల రాజకీయ మనుగడ జగన్ తోనే ముడిపడి ఉందన్నారు. జగన్ కు శాసన సభ్యులు అంబటి రాంబాబు కి అన్ని వర్గాలకు అండగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టంగా పేర్కొన్నారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి,వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించి, కేక్ కట్ చేసి అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జై బూన్ బి, ఏఎంసీ చైర్మన్ రాయపాటి పురుషోత్తం రావు, వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, కట్ట సాంబయ్య, చిట్టా విజయ భాస్కర్ రెడ్డి, మక్కెన అచ్చయ్య, కోడైరెక్క దేవదాసు తదితరులు ఉన్నారు

# స్వచ్ఛ నగరానికి మారు పేరు విజయవాడ నగరం

### గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి :స్వచ్ఛ నగరమంటే రాష్ట్రంలో ముందుగా గుర్తొచ్చేది విజయవాడ అని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గుడ్ మార్నింగ్ విజయవాడ కార్యక్రమంలో భాగంగా 24వ డివిజన్ న్యూ గిరిపురంలో స్థానిక కార్పొరేటర్ కుక్కల అనితతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. అనంతరం గడపగడపకూ తిరిగి క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యకమంపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పిస్తూ చెత్త సేకరణ డబ్బాలను పంపిణీ చేశారు. క్లాప్ కార్యక్రమంలో భాగంగా గార్బేజ్ ఫ్రీ నగరంగా విజయవాడను తీర్చిదిద్దడంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగతంగా పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగస్వామ్యం పంచుకుంటేనే నగరం మరింత సుందరీకరణ దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఫలితంగా పరిసర ప్రాంతాలు, వీధులు శుభ్రంగా ఉండి మురుగు, దోమలను నివారించవచ్చన్నారు. చెత్తను వేరు చేసి అందించేలా ఆయా ఇంటి యజమానులకు అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. అనంతరం స్థానిక ఆరోగ్య కేంద్రంలో కరోనా వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించారు. చిన్నారులందరూ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

**డివిజన్ కార్యాలయం వద్ద ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

ప్రతి పేదవాడి హృదయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానం పదిలమని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 24వ డివిజన్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. తొలుత దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి.. మిఠాయిలు పంచిపెట్టారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో సీఎం జగనన్న పాలన సాగిస్తున్నారని మల్లాది విష్ణు అన్నారు. గడిచిన 3 ఏళ్ల పాలనలో ఒక సమర్థవంతమైన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరూపించుకున్నారని తెలిపారు. అటువంటి నాయకుడు మరో మూడు దశాబ్దాలు సీఎంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని మల్లాది విష్ణు చెప్పారు. కార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్ కొమ్ము చంటి, నాయకులు నైనావతి, బెల్లపు సత్యనారాయణ, ఇస్సాక్, కాజా శంకర్, వెంకట్రామిరెడ్డి, బి.భాస్కరరావు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## రెండు కిరాణా హెూల్ సేల్ దుకాణాల్లో వినియోగదారులకు టోకరా



రావులపాలెం (ప్రజాపాలన ప్రతినిధి) :రావులపాలెంలోని దుర్గా కిరాణా అండ్ డిపార్ట్మెంటల్ స్టోర్స్, శ్రీ వెంకట విద్యా సాయి ట్రేడర్స్ దుకాణాల్లో జిల్లా విజిలెన్స్ ఎస్పీ ఉప్పాడ రవిప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం అధికారులు జరిపిన దాడుల్లో భారీగా అవకతవకలు వెలుగు చూసాయి. దీంతో అధికారులు ఆయా దుకాణాలపై కేసులు నమోదు చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ ఎస్.బి.బాగ్చి ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా విజిలెన్స్ ఎస్పీ రవిప్రకాష్ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో హెూల్ సేల్ ఎడిబుల్ ఆయిల్ దుకాణాలు, రిఫైనరీలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా రావులపాలెం లోని దుర్గా కిరాణా అండ్ డిపార్ట్మెంటల్ స్టోర్స్, శ్రీ వెంకట విద్యా సాయి ట్రేడర్స్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టగా భారీగా అవకతవకలు గుర్తించారు. దుర్గా కిరాణా అండ్ డిపార్ట్మెంటల్ స్టోర్స్ లో ఫ్రీడం బ్రాండ్ సన్ ఫ్లవర్ ఆయిల్ ఐదు లీటర్ల ప్లాస్టిక్ టిన్నుపై ఉన్న ఎం.ఆర్.పి ధర రూ.775 ని పెన్నుతో రూ.875 గా మార్చినట్టు గుర్తించారు. అలాగే గణేష్ బ్రాండ్ ఒక కేజీ జీడిపప్పు పేకెట్ పై మేడేంటరీ డిక్లరేషన్ ఎం.ఆర్.పి, తయారు చేసిన తేదీ, తయారీ సంస్థ చిరునామా , కస్టమర్ కోడ్ వివరాలు లేకపోవడం గుర్తించి లీగల మెట్రాలజీ అధికారులు కేసు నమోదు చేశారు. మరొక దుకాణం శ్రీ వెంకట విద్యా సాయి ట్రేడర్స్ లో ఎలక్ట్రానిక్ కాటాకు స్టాంపింగ్ లేకపోవడం, సౌకమ్ బ్రాండ్ సోడియం కార్బోనేట్ 50 కేజీల బస్తాలు, సన్ రైజ్ స్పెషల్ ఇడ్లీ రవ్వ 25 కేజీల బస్తాలపై మేడేంటరీ డిక్లరేషన్ లేకపోవడంతో లీగల్ మెట్రాలజీ అధికారులు మూడు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రవిప్రకాష్ మాట్లాడుతూ రావులపాలెంతో పాటు పిఠాపురం, రామచంద్రాపురం, మండపేట మండలం ఏడిద గ్రామాల్లోని ఐదు దుకాణాల్లో అవకతవకలు జరిగినట్లు గుర్తించి కేసులు నమోదు చేసామని తెలిపారు. వ్యాపారులు ఎవరైనా ఎడిబుల్ ఆయిల్ అక్రమంగా నిల్వ ఉంచినా, అధిక ధరలకు విక్రయాలు చేసినా, కృత్రిమ కొరత సృష్టించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, లీగల్ మెట్రాలజీ అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## దాద్దాల ప్రభాకర్ రావు కుటుంబానికి సానుభూతి తెలిపిన విష్ణువర్ధన్ రెడ్డి



కావలి మార్చి 12 ప్రజాపాలన ప్రతినిధి : మండలంలోని చెంచుగాని పాళెం తెలుగు దేశం పార్టీ నాయుకులు దద్దాల ప్రభాకర్ రావు తండ్రి దద్దాల చెంచులు మృతిచెందగా వారి కుటుంబానికి, కావలి మండల ప్రజలకు తీరని లోటు అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంభసభ్యులకు ప్రగాఢ సానుభూతి ని మాజీ శాసన సభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సూచన మేరకు కావలి మండలం చెంచుగాని పాళెం నివాసి తెలుగుదేశం పార్టీ నాయుకులు దద్దాల ప్రభాకర్ రావు, తండ్రి దద్దాల చెంచులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. గోసల గోపాల్ రెడ్డి , చిలకపాటి చిట్టి, మద్దలూరు కొండయ్య, గోపికృష, వేణుబాబు, రమేష్, పంగా వెంగళ్రెడ్డి, అప్పల కళ్యాణ్ చక్రవర్తి, ఏటూరి శివ, బత్తుల నాగేశ్వరావు, రాజు, మల్లికార్జున చౌదరి, తిరుమలరెడ్డి, గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం



కావలి మార్చి 12 ప్రజాపాలన ప్రతినిధి : ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో వైఎస్సార్సీపీ 11 వసంతాలు పూర్తి చేసుకొని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రంక్ రోడ్ లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించి 12 సంవత్సరాలు అయిందని తెలిపారు. తండ్రి బాటలోనే తనయుడు కూడా సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. అలాగే కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలు మేరకు వైఎస్సార్సీపీ 11 వసంతాలు పూర్తి చేసుకొని 12వ వస%శీ%తం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా ట్రంక్ రోడ్ లో జండా చెట్టు వద్దఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి 3 వ వార్డ్ ఇంచార్జీ మండలి కృష్ణారావు ఘనంగా నివాళులర్పించారు. నాయుబ్ రసూల్, షేక్ మున్నిర్ ముప్పాల శ్రీనివాసులు వైఎస్సార్సీపీ నేతలు,కార్య కర్తలు,అభిమానులు, పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి నావంతు పూర్తి సహకారం ఉంటుంది



మాచర్ల. మార్చి 12 ప్రజా పాలన ప్రతినిధి : విద్యాభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని, పల్నాడులోని అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. దుర్గిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించిన నూతన బిల్డింగ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ఎంపీ, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణరెడ్డి, వైసీపీ యువజన ప్య్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. నాయకులు గ్రామంలో ఈ సందర్భంగా ర్యాలీ ఏర్పాటు చేశారు. నూతన బిల్డింగ్ను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సభలో ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రసంగించారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ముఖ్యంగా మహిళలు ప్రభుత్వం అందింస్తున్న పథకాలను వినియోగించుకుని ఉన్నత చదువులు చదవాలని, సమాజంలో స్వయం ఉపాధితో ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు పిల్లల చదువును ప్రోత్సహించాలని కోరారు. ఇంటర్మీడియట్లో 70శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అగ్రికల్చర్ బీఎస్సీ గ్రూప్లో 50శాతం ఫీజు రాయితీ అందిస్తామని సభాముఖంగా పేర్కొన్నారు.

## ఆర్యవైశ్య పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి



ఒంగోలు, ప్రజాపాలన ప్రతినిధి: మును పెన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ, అర్య వైశ్యులకు అండదండలు అందిస్తూ, తాను నమ్మిన, తనను నమ్మిన ప్రజలకు మంచి చేయడమే ఏకైక లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి మరోసారి నిరూపించారని ఛాంబర్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ శిద్ధా సుధీర్ బాబు అన్నారు. తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆర్యవైశ్య కార్పొరేషనుకి 915.49 కోట్ల రూపాయల నిధులు కేటాయించిన నేపథ్యంలో ఆర్యవైశ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేసి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ లకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాశంజిల్లా ఒంగోలు నగరంలోని ఆర్యవైశ్య సంఘం భవన్లో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలోని ఆర్య వైశ్యుల అభ్యున్నతి, సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్కు రికార్డు స్థాయిలో 915.49 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించి యావత్ ఆర్యవైశ్య సోదరీ సోదరుల అభిమానాన్ని పొందారు. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహాన్ని ఒంగోలులో ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చెప్పడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు నల్లమల్లి బాలు, మిరియాల కృష్ణ, ఉప్పలపాటి శ్రీనివాసరావు, కె. శ్రీనివాసరావు, కనమర్లపూడి హరిప్రసాద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు. మీడియా సమావేశంనకు ముందుగా శిద్దా సుధీర్ బాబుతో ఆర్యవైశ్య నాయకులు భారీ బాణాసంచా పేల్చి తమ ఆనందం వ్యక్తం చేశారు.

## సిపిఎం ఒంగోలు నగర కమిటీ సమావేశం

ఒంగోలు, ప్రజాపాలన ప్రతినిధి: సీపిఎం ఒంగోలు నగర కమిటీ ఒంగోలులోని జిల్లా సీపీఎం కార్యాలయం సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు మోపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన చెత్త సేకరణ పన్ను నగరంలో వసూలు చేస్తున్నారు. హౌసింగ్ ఇండ్ల లోన్లకు ప్రభుత్వం డబ్బులు చెల్లించడం లేదని, ఓటిఎస్ విషయంలో కూడా ఇంతవరకు రిజిస్ట్రేషన్లు జరగటం లేదని అన్నారు. ఓటిఎస్ పేరుతో ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేశారు కానీ నిజమైన వారికి రిజిస్ట్రేషన్ లేవని, వాటిని వెంటనే చేయాలన్నారు. అలాగే టిడ్కో ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగరంలో మంచినీటి కోసం ముఖ్యమంత్రి గారు వాగ్దానం చేసిన 400 కోట్ల నిధులు వెంటనే తేవాలని సమావేశంలో తీర్మానించారు. జిల్లాకు చెందిన మంత్రి బాలినేని ఒంగోలు మున్సిపల్ ఎన్నికల అనంతరం ప్రతి డివిజన్ కు 20 లక్షల చొప్పున 10 కోట్ల నిధులు కేటాయిస్తామని చెప్పారు. కానీ ఆ వాగ్దానం ఇంతవరకు నెరవేరలేదని, ఈ సమస్యను పరిష్కరించాలని సిపిఎం డిమాండ్ చేస్తోందని కొండారెడ్డి తెలిపారు. ఒంగోలు నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని చెప్పారు. మార్చి 13 వ తేదీ సిపిఎం జనరల్ బాడీ సమావేశం సుందరయ్య భవన్ ప్రాంగణంలో సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతుందని సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరవుతారని అలాగే సీపిఎం సభ్యులు సానుభూతిపరులు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి జీ రమేష్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు వీరాస్వామి, కంకణాల రమాదేవి, తంచి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో వైస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఎంపీ మార్గాని భరత్



రాజమహేంద్రవరం ప్రజాపాలన ప్రతినిధి:మార్గాని ఎస్టేట్స్, ఎంపీ కార్యాలయం నందు ఘనముగా వైస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాజమండ్రి ఎంపీ, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ శ్రీ మార్గాని భరత్, విశిష్ట అతిధులు గా పాల్గొన్న మాజీ శాసన సభ్యులు రౌతు సూర్యప్రకాశరావు, రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్. వైస్సార్సీపీ నగర వార్డ్ ఇంచార్జిలు, పార్టీ శ్రేణులు, వివిధ విభాగాల కార్యదర్శులు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు సమక్షంలో ఎంతో అట్టహాసముగా స్వర్గీయ డాక్టర్ వై యస్ రాజశేఖరరెడ్డి పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పార్టీ జెండాను ఎగురవేసిన ఎంపీ భరత్. ఎంపీ భరత్ మాట్లాడుతూ పార్టీ స్థాపించి 11 సంవత్సరాలు పూర్తి చేసి 12 వ సంవత్సరం అడుగుపెట్టిన సందర్భముగా వైస్సార్సీపీ కుటుంబ సభ్యులకు శుభకాంక్షలు తెలిపారు. 11 ఏళ్ళ క్రితం ఒకే ఒక్కడు కేంద్రం, రాష్ట్రంలోఉన్న వున్న కాంగ్రెస్ పార్టీ, అలాగే తెలుగుదేశం పార్టీ ఒక వైపు వీళ్లతో ఒంటరిగా పోరాడి, ఎన్నో ఒడిదుడుకులు, మరెన్నో కేసులు అన్ని సమస్యలు అయినా మనోధైర్యంతో, ధృఢసంకల్పముతో ఓదార్పు యాత్ర, ఎన్నో ధర్నాలు, గర్జనలు అన్నింటికీ మించి 3648 కిలోమీటర్ల పాదయాత్ర, ప్రజల ఆశీస్సులు, అవ్వ తాతల దీవెనలతో 151 అసెంబ్లీ సీట్లు, 22 ఎంపీ సీట్లు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఎన్నో ప్రజహిత పథకాలతో ముందరకు వెళ్తున్న ఒకే ఒక్కడు జగన్. ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యం, మహిళా సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని పరిపాలన చేస్తున్న మన ప్రియతమ నాయకుని మేము ఎల్లవేళలా చేదోడు వాదోడు గా ఉంటామని ఎంపీ భరత్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ దివంగత నేత స్వర్గీయ డాక్టర్ రాజశేఖరరెడ్డి ఆశయాలతో, ప్రజల దీవెనలతో వైస్సార్సీపీ పార్టీ ని ముందరకు తీసుకుని వెళ్లాలని, 12 కాదు మరెన్నో ఏళ్ళు మన పార్టీ ప్రజలకు సేవలు చేయాలని కోరారు. రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ మాట్లాడుతూ 12 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న మన పార్టీకి, వైస్సార్సీపీ కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజారంజక పాలనకు నిలువుటద్దం మన రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన అని కొనియాడారు.

## నిరు పేదల అభ్యున్నతి కోసమే వైఎస్సార్సీపీ ఆవిర్భవించింది



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి : నిరుపేదల అభ్యున్నతి కోసం, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిందని మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలా రెడ్డి పేర్కొన్నారు. శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కంబాలచెరువు హైటెక్ ఆటో స్టాండ్ యూనియన్, మహిళా సంఘాలు, రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సువర్ణ అధ్యాయం అని పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజాసంక్షేమం కోసం రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న ప్రమాదవశాత్తు మృతి చెందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల మురళీధర్, వాకచర్ల కృష్ణ, నక్క నగేష్, బాపన సుధారాణి, నరవ గోపాలకృష్ణ, దాసి వెంకట్రావు, కోరుమిల్లి అనురాధ, పెంకే సురేష్, డాక్టర్ అనుసూరి పద్మలత, మాసా రామజోగి, దుర్వాసుల సత్యనారాయణ, గుదే రఘునరేష్, ముత్యాల వీర అప్పారావు, కస్సే రాజేష్, ఇంటి దొరబాబు, మేడబోయిన సునీల్, మహమ్మద్ ఆరిఫ్, సుభాష్ రెడ్డి, కుమార్ యాదవ్, మహమ్మద్ గౌస్, రొక్కం త్రినాథ్, ముమ్మిడి వీరబాబు, చోడిశెట్టి పళ్ళం రాజు, ర్యాలీ రామకృష్ణ, శివ, కంబాల పేట పెద్ద రాజేష్, మున్నా, కొమ్ము జిగ్గర్, కురుమిల్లి స్వరూప, గుంట ముక్కల రాజు, ఆడారి లక్ష్మీనారాయణ, తాళ్ల పాటి విజయకుమార్, బెజవాడ రాజ్ కుమార్, దాసి కిరణ్, అందనాపల్లి సత్యనారాయణ, లంక ప్రసాద్, మహిళా సంఘాల సభ్యులు, హైటెక్ బస్ స్టాండ్ ఆటో స్టాండ్ యూనియన్ సభ్యులు, వైఎస్ఆర్సీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్లో అగ్నిప్రమాదం



ఒంగోలు,ప్రజాపాలన ప్రతినిధి: నగరం నడిబొడ్డున ఉన్న వెన్నెల బార్ అండ్ రెస్టారెంట్లో అగ్నిప్రమాదం సంభవించింది. గత కొంత కాలంగా మూసి ఉన్న ఈ వెన్నెల రెస్టారెంట్లో నుండి ఒక్కసారిగా పొగలు రావడం గమనించిన చుట్టుపక్కల షాపుల యజమానులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడం జరిగింది. దీంతో హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదం చోటుచేసుకున్న వెన్నెల బార్ అండ్ రెస్టారెంట్ వద్దకు చేరుకుని మంటలను కొంతమేరకు అదుపులోకి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా రెస్టారెంటులో ఉన్న ఫర్నిచరుతో పాటు కొంత సామాగ్రి కూడా అగ్నికి ఆహుతి అయ్యింది. ఈ వెన్నెల బార్ అండ్ రెస్టారెంటు లోపలనుండి ఒకసారిగా పొగలు పెద్ద ఎత్తున రావడం గమనించిన షాపుల యజమానులు, సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. మరోవైపు ఈ బార్ అండ్ రెస్టారెంటు నుండి ఒక్కసారిగా పొగ, మంటలు రావడంతో ప్రక్కనే ఉన్న షాపుల యజమానులు తమ షాపులకు ఈ మంటలు వ్యాపించకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడం జరిగింది. వెంటనే ఈ ప్రాంతానికి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది ఈ వెన్నెల బార్ అండ్ రెస్టారెంట్లో నుండి వస్తున్న మంటలను సకాలంలో అదుపులోకి తీసుకుని రావడంతో చుట్టు పక్కల షాపుల యజమానులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా వైఎస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవం

ఒంగోలు, ప్రజాపాలన ప్రతినిధి: వైఎస్సార్సీపి ఆవిర్భవించి పన్నెండేళ్ళు పూర్తయిన సందర్భంగా సంతనూతలపాడు నియోజకవర్గవ్యాప్తంగా వైఎస్సార్సీపీ శ్రేణులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఒంగోలులోని సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయం వైఎస్సార్ విజయభవన్లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాగులుప్పలపాడు ఎంపీపీ నల్లమలుపు అంజమ్మ, జెడ్పీటీసి రత్నభారతితో కలిసి నాగులుప్పలపాడు మండలంలో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే సుధాకరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగులుప్పలపాడు మండలంలోని పలు గ్రామాలలోని దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు పలు గ్రామాల్లో వైఎస్సార్సీపీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అదే విధంగా పొగాకు సమాఖ్య ఆధ్వర్యంలో ఎరువుల డిపో వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే సుధాకరబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మద్దిపాడు మండలంలోని దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడంతో పాటు పలు గ్రామాల్లో వైఎస్సార్సీపీ జెండాను ఆవిష్కరించారు.

## రాజమహేంద్రి మహిళా డిగ్రీ అండ్ పీ.జీ కళాశాల వాలంటీర్లు చే మొక్కలు నాటినారు



రాజమహేంద్రవరం :ప్రజాపాలన ప్రతినిది :రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పీ.జీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. 1 వ యూనిట్ మరియు 2 వ యూనిట్ లచే నిర్వహించబడుతున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం 3 వ రోజు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక రాజమహేంద్రవరం మున్సిపల్ కాలనీ గ్రౌండ్ దగ్గర మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి తేతలి సత్య సౌందర్య గారు విచ్చేసి మొక్కలు నాటి మాట్లాడుతూ చెట్లు ప్రగతికి మెట్లు అని తెలుపుతూ, అంతేకాకుండా చెట్ల వల్ల మానవాళికి ప్రాణవాయువు దొరుకుతుందని అందువల్ల ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటడమే కాకుండా వాటిని పూర్తిగా సంరక్షించి పెంచాలని ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లకు, విద్యార్థులకు సూచించారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత కూడా ఏర్పడుతుందని విద్యార్థులకు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ 1వ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లక్ష్మీ ప్రవీణ, 2వ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.కె. ఎస్. ప్రసాద్ మరియు సురేష్ మరియు కళాశాల కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఖాళీల భర్తీకై ధర్నా, ఉద్రిక్తత, అరెస్ట్



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.35 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన మహాధర్నాను ధర్నాచౌక్ లో అడ్డుకుని పోలీసులు అరెస్టులు చేశారు. పోలీసులకు విద్యార్థి,యువజన సంఘాల నాయకులకు మధ్య తోపులాట జరిగింది. నాయకులను వ్యానుల్లోకి ఎక్కించి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్బంగా పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎ. రవిచంద్ర, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. లెనిన్ బాబు,టీ ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యమ్. వీ. ప్రణవ్ గోపాల్,ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, డీ వై వై ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యారావు,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్,పీ డీ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. రామ్మోహన్ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలారు నాగ శ్రవణ్, ఐసా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్ లు మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో జగన్ ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని దుయ్యబట్టారు. 2.35 లక్షల ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేస్తానని ఇచ్చిన హామీని అమలుచేయకుండా నిరుద్యోగులను వంచించాడని విమర్శించారు. శాసన సభలో 60 వేల ఉద్యోగాలున్నాయని ప్రకటించిన ప్రభుత్వం తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు వేలాది రూపాయలు వెచ్చించి శిక్షణ తీసుకుంటున్నారని తెలిపారు. అరెస్ట్ అయిన సుమారు 100 పైగా నాయకులను భవానీపురం,అజిత్ సింగ్ నగర్, గన్నవరం పోలీస్ స్టేషన్ లకు తరలించారు. ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, పీ డీ ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ. భూషణం నాయకులు ఐ. రాజేష్,సాయి, సుబ్బారావు,అఖిల్,దండమూడి చౌదరి,సత్యసాయి,రవి నాయుడు,సోమేశ్వరావు, తదితరులున్నారు.

## శరణ్ ని వదిలే ప్రసక్తే లేదు : బెల్లంకొండ సురేష్



ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ ఆయన తనయుడు హీరో బెల్లంకొండ శ్రీనివాస్ లపై చీటింగ్ కేసుని నమోదు చేస్తూ శరణ్ అనే వ్యక్తి బంజారా హిల్స్ పోలీస్‌స్టేషన్ లో కేసు ఫైల్ చేయడం సినీ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ఫైన్షియర్ గా చెప్పుకున్న శరణ్ తనని ఆ ఇద్దరు నమ్మించి మోసం చేశారని సినిమా తీస్తామంటూ 85 లక్షలు కాజేశారని ఈ విషయంలో తాను మోసపోయానని శరణ్ బంజారా హిల్స్ పోలీసుల్ని ఆశ్రయించిన విషయం తీవ్ర కలకలం రేపింది. అయితే ఈ విషయంపై ఆగ్రహాన్నివ్యక్తం చేసిన బెల్లంకొండ సురేష్ శరణ్ ని ఎట్టిపరిస్థితుల్లో వదిలే ప్రసక్తిలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ప్రత్యేకంగా మీడియా ముందుకొచ్చిన బెల్లంకొండ సురేష్ ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతని సంతరించుకుంది. నన్ను నా ఫ్యామిలీ ని ఇబ్బంది పెట్టేందుకు కొంత మంది పన్నిన కుట్రలో భాగంగానే నా పై కేసు నమోదు చేశారని నాకు శరణ్ ఎలాంటి డబ్బు ఇవ్వలేదని స్పష్టం చేశారు. నా పై నా కొడుకు పై కావాలనే కుట్ర చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని శరణ్ ఒక్క పైసా మాకు ఇవ్వలేదు డబ్బులు ఇచ్చినట్టుగా సాక్ష్యాలు వుంటే పోలీసులకు ఇవ్వాలి. శరణ్ తో కలిసి కొంత మంది వ్యక్తులు నా కుటుంబంపై కుట్ర చేస్తున్నారు. నాకు డబ్బులు ఇచ్చినట్టుగా ఆధారాలు చూపించకపోతే పరువు నష్టం దావా వేస్తా. నా ఫ్యామిలీ ఎదుగుదలని చూసి ఓర్వలేకే కేసులు పెడుతున్నారు. విచారణకు ఖచ్చితంగా సహకరిస్తా. గత ఐదేళ్లుగా ఎలాంటి ఫంక్షన్ లకు రాకుండా మా పని మేము చేసుకుంటున్నాం. అలాంటి మమ్మల్ని కావాలనే ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దీని వెనక పెద్ద వ్యక్తి వున్నారు. అది ఎవరో సాక్ష్యాధారాలతో సహా సోమవారం బయటపెడతా అన్నారు బెల్లంకొండ సురేష్. ఆయన ఇంకా మాట్లాడుతూ 'శరణ్ నా పిల్లల జోలికి వచ్చాడు. నా పిల్లలు నాకు పంచ ప్రాణాలు. శరణ్ ను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలే ప్రసక్తే లేదు. తనని లీగల్ గా పతనం చేస్తా. శరణ్ ది మాఊరే.. ప్రతీ వారం ఫోన్ చేసి టికెట్ లు కావాలని వేధించే వాడు. అతని బాధ తట్టుకోలేక టికెట్ లు ఇవ్వమని నేనే చెప్పాను. తను నా కొడుకుల జోలికి వచ్చాడు. అలాంటి వ్యక్తికి ఖచ్చితంగా బుద్ధి చెబుతాను. అతన్ని క్షమించను. బ్లాక్ మెయిల్ లో భాగంగానే ఇదంతా చేస్తున్నారు' అంటూ శరణ్ పై బెల్లంకొండ సురేష్ నిప్పులు చెరిగారు.

## సందీప్ కిషన్ సాలిడ్ ప్రాజెక్ట్ లోకి వరుణ్ సందేశ్ ఎంట్రీ.!




మన టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోస్ లో ఒకడైన సందీప్ కిషన్ ఇప్పుడు ఇంట్రెస్టింగ్ లైనప్ ని సిద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే వాటిలో భారీ హంగులు కలిగిన బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ చేస్తున్నాడు అదే "మైఖేల్". కంప్లీట్ సాలిడ్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో రంజిత్ జేయకొడి దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సందీప్ కిషన్ తో పాటు మరింత మంది అగ్ర తారాగణం కనిపించనున్నారు. మరి ఇప్పుడు లేటెస్ట్ గా మేకర్స్ ఇంకో క్రేజీ అనౌన్సమెంట్ ని అందించారు. దీని ప్రకారం అయితే ఈ సినిమాలో ప్రముఖ నటుడు వరుణ్ సందేశ్ ని ఆహ్వానించినట్టు తెలుపుతున్నారు. వరుణ్ సందేశ్ నుంచి ఒక మంచి రీఎంట్రీ కోసం ఎదురు చూస్తున్న వారికి అయితే ఇది ఒక మంచి న్యూస్ అని చెప్పాలి. మరి ఈ సినిమాలో వరుణ్ ఎలాంటి రోల్ లో కనిపిస్తాడో చూడాలి. ఇక ఈ సినిమాలో హీరోయిన్ గా దివ్యాన్షా కౌశిక్ హీరోయిన్ గా నటిస్తుండగా గౌతమ్ మీనన్, వరలక్ష్మి శరత్ కుమార్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అలాగే శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్ పి మరియు కరణ్ సి ప్రొడక్షన్స్ వారు పాన్ ఇండియా లెవెల్లో ఈ చిత్రాన్ని నిర్మాణం వహిస్తున్నారు.

## ఎన్టీఆర్ హీరోగా 'పెద్ది' లైన్ మీదికొచ్చినట్టే!



ఎన్టీఆర్ తాజా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి 'ఆర్ ఆర్ ఆర్' రెడీ అవుతోంది. ఈ నెల 25వ తేదీన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఆ రోజు కోసం అంతా ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్ కెరియర్లోనే ఈ సినిమా ప్రత్యేకమైన స్థానంలో నిలిచిపోతుందని చెప్పుకుంటున్నారు. ఎన్టీఆర్ కూడా ఈ సినిమా విడుదల కోసమే వెయిట్ చేస్తున్నాడు. ఇక ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ఆయన రంగంలోకి దిగబోతున్నాడు. సుడిగాలిలా ప్రమోషన్స్ ను చుట్టబెడుతూ అన్ని భాషల్లోని ప్రేక్షకుల ముందుకు ఈ సినిమాను తీసుకెళ్లనున్నాడు. ఈ సినిమా తరువాత దాదాపు పాన్ ఇండియా సినిమాలు మాత్రమే చేయాలని ఎన్టీఆర్ నిర్ణయించుకున్నాడు. అందుకు తగిన కథలనే ఎంచుకుంటున్నాడు కూడా. తన తదుపరి సినిమాను ఆయన కొరటాల శివ దర్శకత్వంలో చేయనున్నాడు. ఇది కూడా ఒక పాన్ ఇండియా సినిమాకి తగిన లక్షణాలు పుష్కలంగా ఉన్న కథనే. కొరటాల మార్క్ వినోదంతో పాటు సామాజిక సందేశంతో కూడిన కథనే. కొరటాల స్నేహితుడు .. కల్యాణ్ రామ్ కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో కథానాయికగా అలీయా భట్ పేరు వినిపిస్తోంది. ఇక మరో వైపున ఎన్టీఆర్ కి దర్శకుడు బుచ్చిబాబు కూడా ఒక కథను వినిపించాడు. ఇది స్పోర్ట్స్ నేపథ్యంలో సాగే కథ. ఈ కథలో ఎన్టీఆర్ 'అథ్లెట్'గా కనిపించనున్నాడు. ఈ సినిమాకి 'పెద్ది' అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారు. ఈ సినిమాలో ఆయన పాత్ర పేరు 'పెద్ది'. దానినే టైటిల్ గా సెట్ చేసినట్టు తెలుస్తోంది. ఈ కథకి కూడా పాన్ ఇండియా స్థాయి స్కోప్ ఉంది. ఈ సినిమాను భారీ బడ్జెట్ తో చేయడానికి మైత్రీ బ్యానర్ వారు రెడీగా ఉన్నారు. ఎన్టీఆర్ కి సుకుమార్ పై మంచి నమ్మకం ఉంది. ఈ కథను ఆయన ఓకే చేయడం వలన .. ఆయన శిష్యుడే బుచ్చిబాబు కావడం వలన ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఏప్రిల్ 11వ తేదీన ఈ సినిమాను గురించి మైత్రీ మూవీ మేకర్స్ వారు అధికారిక ప్రకటన చేయనున్నారు. అయితే ఎన్టీఆర్ తదుపరి సినిమా విషయంలో అందరిలో ఉన్న సందేహం ఒకటే. కొరటాల సినిమా తరువాత బుచ్చిబాబు సినిమా చేస్తాడా? లేదంటే ముందుగా బుచ్చిబాబుతోనే సెట్స్ పైకి వెళతాడా? అని. అయితే 'ఆర్ ఆర్ ఆర్' కోసం ఇప్పటికే ఎక్కువ కాలాన్ని కేటాయించిన ఎన్టీఆర్ ఇక తన సినిమాల విషయంలో ఎక్కువ గ్యాప్ రానీయకుండా చూసుకోవాలనే ఆలోచనలో ఉన్నాడట. ఈ రెండు సినిమాలను ఒకే కాలంలో పూర్తిచేసేలా ఆయన తన షెడ్యూల్స్ ను ప్లాన్ చేసుకుంటున్నాడని అంటున్నారు.

## రాధేశ్యామ్ కి 'మురారి' తో పోలిక

ప్రభాస్ హీరోగా తెరకెక్కి తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన రాధేశ్యామ్ సినిమా మిశ్రమ స్పందన దక్కించుకుంది. సినిమా భారీ ఓపెనింగ్స్ ను రాబట్టింది అంటూ ట్రేడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. పాన్ ఇండియా రేంజ్ లో ఈ సినిమా మంచి టాక్ ను సొంతం చేసుకుంది. వసూళ్లు చాలా పాజిటివ్ గా ముందు ముందు కూడా ఉంటాయనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. సినిమాకు పబ్లిక్ టాక్ మరియు రివ్యూ లు విభిన్నంగా వచ్చాయి. ఎవరి అభిప్రాయం వారిది అన్నట్లుగా చాలా క్లియర్ గా డివైడ్ టాక్ కనిపించింది. ముఖ్యంగా క్లాస్ ప్రేక్షకులకు సినిమా మా పర్వాలేదు.. ఫీల్ గుడ్ మూవీ అనిపించింది. కానీ మాస్ ఆడియన్స్ లో కొంత మంది మాత్రం సినిమా పై కాస్త అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాధేశ్యామ్ సినిమాలో కమర్షియల్ ఎలిమెంట్స్ లేకపోవడంతో పాటు ప్రభాస్ ని ఆయన స్థాయికి తగ్గట్టుగా చూపించలేదు అంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలోనే సినీ విశ్లేషకులు కొందరు రాధేశ్యామ్ సినిమా మహేష్ బాబు కొన్ని సంవత్సరాల క్రితం నటించిన మురారి సినిమా తో పోలుస్తారు. మహేష్ బాబు మురారి సినిమా లో మంచి యాక్టింగ్ తో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ సినిమా కూడా అప్పట్లో డివైడ్ టాక్ తెచ్చుకుంది. కమర్షియల్ గా మురారి సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోయినా.. మహేష్ బాబుకి మంచి పేరు తెచ్చి పెట్టడంతో పాటు ఆ తర్వాత తర్వాత పాటలకు మరియు సినిమా కు మంచి రెస్పాన్స్ దక్కింది. ఇప్పటికి కూడా టీవీలో మురారి సినిమా వస్తుంది అంటే ప్రేక్షకులు ఆసక్తిగా చూసే వారు చాలా మంది ఉన్నారు. మురారి సినిమా క్లైమాక్స్ ప్రేక్షకులను కన్విన్స్ చేసే విధంగా లేదంటూ విమర్శలు వచ్చాయి. క్లైమాక్స్ తో పాటు కొన్ని సన్నివేశాలు మరీ స్లోగా సాగాయని.. కమర్షియల్ ఎలిమెంట్స్ కు దూరంగా ఉన్నాయంటూ విమర్శలు వచ్చాయి. ఇప్పుడు అదే తరహాలో రాధేశ్యామ్ సినిమా కి కూడా కమర్షియల్ ఎలిమెంట్స్ తక్కువ ఉన్నాయని.. ముఖ్యంగా క్లైమాక్స్ విషయంలో చిత్ర యూనిట్ సభ్యులు ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయారు అంటూ విమర్శలు వస్తున్నాయి. కానీ ఒక వర్గం ప్రేక్షకులు మురారి ని ఎలా అయితే ఆదరించారో అలాగే రాధేశ్యామ్ ని ఆదరిస్తారు అనే టాక్ వినిపిస్తోంది. ముందు ముందు ప్రేక్షకులు సినిమా యొక్క గొప్పతనాన్ని తెలుసుకుంటారు అంటూ ప్రభాస్ అభిమానులు మరియు కొందరు ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నారు. కమర్షియల్గా మరీ దారుణమైన ఫలితాన్ని చవి చూడ పోవచ్చు.. కానీ భారీ బ్లాక్ బస్టర్ గా మాత్రం నిలిచే అవకాశం లేదు అప్పట్లో మురారి సినిమాకు ఎలాంటి ఫలితం అయితే దక్కిందో ఈ సినిమా విషయంలో కూడా అదే జరుగుతుంది. ఈ సినిమాకు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సినిమా ను చూసే మూడ్ మరియు ప్రేక్షకుడిని బట్టి రాధేశ్యామ్ సినిమా ఫలితం ఉంది.

## పూజాహెగ్డే మనసులో వినూత్న కోరికలు!



ముంబై బ్యూటీ పూజాహెగ్డే కెరీర్ ఫుల్ స్వింగ్ లో ఉంది. టాలీవుడ్..కోలీవుడ్..బాలీవుడ్ అంటూ మూడు పరిశ్రమల్ని చుట్టేస్తుంది. నటిగా డే బై డై షైన్ అవుతూ కెరీర్ ని సక్సెస్ ఫుల్ గా ముందుకు తీసుకెళ్తోంది. ముఖ్యంగా తెలుగు సినిమాలు బుట్టబొమ్మ కెరీర్ కి పెద్ద టర్నింగ్ అని చెప్పొచ్చు. ఇక్కడ సక్సెస్ ఫుల్ గా రాణిచండంతోనే పరభాషల్లోనూ అవకాశాలకు పునాది పడింది. అల వైకుంఠపురములో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్ లర్ తో బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు ఖాతాలో వేసుకుంది. నిన్నటి రోజున బ్యూటీ నటించిన పాన్ ఇండియా చిత్రం రాధేశ్యామ్ కూడా రిలీజ్ అయింది. ఈ సినిమాకి డివైడ్ టాక్ వచ్చినప్పటికి నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో నటించడం..పూజా యాక్టింగ్ స్కిల్స్ ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. రొమాంటిక్ లవ్ స్టోరీ చిత్రంలో పూజా పాత్ర హైలైట్ అయింది. నటిగా పూజాహెగ్డే కెరీర్ కి ప్లస్ అనే చెప్పొచ్చు. సినిమా కమర్షియల్ గా సక్సెస్ అవుతుందా? లేదా ? అన్నది పక్కనబెడితే నటిగా పూజాహెగ్డే సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ ఆకట్టుకుంది. రాధేశ్యామ్ ప్రచార కార్యక్రమాల్లో సైతం తన పాత్రకి వీలైనంత రీచ్ అయ్యేలా ప్రయత్నం చేసింది. తాజాగా బ్యూటీ లేడీ ఓరియేంటెడ్ చిత్రాలపైనా తన అభిరుచిని చాటింది. దక్షిణాది ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్స్ కి దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. బలమైన మహిళా ప్రాధాన్యమున్న పాత్రల్ని సృష్టించడంలో ఇక్కడి మేకర్స్ చాలా ప్రత్యేకతను కలిగి ఉన్నారు. నిర్మాతలు అలాంటి కథల్ని ఎంకరేజ్ చేయడంలో ముందుంటున్నారు. వాటిద్వారా హీరోయిన్లకు మంచి గుర్తింపు..పేరు ప్రఖ్యాతలు దక్కుతున్నాయి. ఒక అమ్మాయి గా సీత ఔర్ గీతలో హేమమాలిని గుండాలను కొట్టడం చూసినప్పుడు - గాల్ గాడోట్ వండర్ వుమెన్ పాత్రల్లో అమ్మాయిలు కనిపించినప్పుడు... ఏంజెలీనా జోలి మిస్టర్ అండ్ మిసెస్ లో హార్డ్ కోర్ యాక్షన్ చూసినప్పుడు ఎంతో శక్తివంతమైన మహిళా పాత్రలని అనుభూతి కల్గుతుంది. అది నాకు ఎంతో ఎనర్జీని. ఉత్సాహాన్ని ఇస్తుంది. ఇంకా ఏదైనా పెద్దగా చేయాలని అలాంటి పాత్రలు ప్రేరణని కల్పిస్తాయి అని తెలిపింది. ఏదో ఒకరోజు పూర్తి స్థాయి యాక్షన్ చిత్రం చేసి భవిష్యత్ తరానికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షని వ్యక్తం చేసింది. అమ్మాయిలు బలంగా..మరింత ధృఢంగా ఉండే మరిన్ని సినిమాలు రావాలి. కానీ ఇప్పటివరకూ అలా జరగడం లేదు. నేను ఇలా మాట్లాడటం వెనుక కారణం మార్పు రావాలన్నదే ఆకాంక్షతోనే అని తెలిపింది. తెలుగులో ఇటీవలి కాలంలో లేడీ ఓరియేంటెడె చిత్రాలకు పెద్ద పీఠ వేస్తోన్న సంగతి తెలిసిందే. సావిత్రి జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన మహానటి సినిమాతో తెలుగు సినిమాకు జాతీయ..అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్ లో మహానటి పలు అవార్డులు..రివార్డులు సైతం దక్కించుకుంది. ఇతర భాషల సక్సెస్ ఫుల్ లేడీ ఓ రియేంటెడ్ చిత్రాల్ని టాలీవుడ్ మేకర్స్ ఇప్పుడిప్పుడే రీమేక్ చేస్తున్నారు. హాలీవుడ్ సినిమాల ప్రభావం తెలుగు సినిమాలపై పడుతుండటం విశేషం. సాంకేతికంగాను హాలీవుడ్ ని టెక్నాలజీని అందుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## సర్కారు వారి పాట రిలీజ్ పై మరో ఇంట్రెస్టింగ్ బజ్..!




మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ అండ్ మోస్ట్ అవైటెడ్ సినిమా "సర్కారు వారి పాట" కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ అండ్ స్టైలిష్ ఎంటర్టైనర్ కోసం అభిమానులు ఎప్పుడు నుంచో ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమా రిలీజ్ కి సంబంధించి గత కొన్ని రోజులుగా పలు ఆసక్తికర ఊహాగానాలే వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు దీనిపై మరింత క్లారిటీ వినిపిస్తుంది. బహుశా పాన్ ఇండియా రేంజ్ లోనే సినిమా రిలీజ్ ఉండొచ్చు అని పక్కన పెడితే దాదాపు అయితే సౌత్ లోని అన్ని ముఖ్య భాషల్లో ఈ సినిమా రిలీజ్ ఉండొచ్చని తెలుస్తుంది. ఇప్పటికే తమిళ్ రిలీజ్ ఆల్రెడీ ఫిక్స్ అయ్యింది. దీనితో మిగతా భాషలపై కూడా మేకర్స్ పరిశీలనలో ఉన్నారట. అయితే మహేష్ ఫ్యాన్స్ మాత్రం ఈ సినిమా హిందీ రిలీజ్ కోసం ఎక్కువగా కోరుకుంటున్నారు. మరి చూడాలి ఈ సినిమా రిలీజ్ ప్లాన్ ఎలా ఉంటుందో అనేది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com